

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

శనివారం 28-02-2026 పేజీలు: 22


## విశాఖలో నేటి నుంచి సెలబ్రిటీ క్రికెట్ జోష్

3వ పేజీలో

## నేడే జీవీఎంసీ చివరి కౌన్సిల్

⇨ వీడ్కోలుకు వేళాయే.. ⇨ కూటమి 'మహా' పాలనకు తెర! ⇨ చివరి సమావేశంలో 37 అంశాలతో అజెండా ⇨ 37 అంశాలతో అజెండా.. ⇨ మారిన రాజకీయ సమీకరణాలు ⇨ ఎన్నికల నగారా మోగేనా? లేక వాయిదా పడేనా?



2వ పేజీలో

## భోగాపురంలో భూములను ఇచ్చేదేలేదు

➤ గొంతు చిల్చుకుని చెబుతున్నాం ➤ విమానాశ్రయానికి 900 ఎకరాలను ఇచ్చిన మాపై పిడుగుద్దులా ➤ అభివృద్ధి పేరుతో భూములను లాక్కోవద్దు ➤ భోగాపురంలో 21వ రోజుకు చేరిన రైతుల నిరసనలు



5వ పేజీలో




# నేడే జీవీఎంసీ చివరి కౌన్సిల్

**విశాఖపట్నం, ప్రత్యేక ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) చరిత్రలో మరో అధ్యాయం ముగియనుంది. ఈనెల 28న జరగనున్న కౌన్సిల్ సమావేశం ప్రస్తుత పాలకవర్గానికి ఆఖరిది కానుంది. మార్చి 18తో ఈ పాలకవర్గం గడువు ముగియనుంది. కార్పొరేటర్లందరూ త్వరలో 'మాజీలు' కాబోతున్నారు. ఈ నేపథ్యంలో 28న జరగబోయే సమావేశం కేవలం అజెండా అంశాలకే పరిమితం కాకుండా, కూటమి పాలనకు జ్ఞాపకాలు, రాజకీయ పరిణామాల కలయికగా మారనుంది.

## - 37 అంశాలతో అజెండా..

మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరగనున్న ఈ చివరి సమావేశంలో మొత్తం 37 అజెండా అంశాలను చర్చకు పెట్టనున్నారు. నగరంలోని వివిధ వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు కొందరు ఉద్యోగుల సర్వీస్ విషయాలకు సంబంధించిన కీలక నిర్ణయాలకు ఈ సమావేశంలో ఆమోద ముద్ర వేయనున్నారు. గత సమావేశాల్లోలాగా రచ్చ, రగడ లేకుండా.. ప్రశాంతంగా ఈ చివరి భేటీని ముగించాలని పాలకపక్షం భావిస్తోంది.

## - మారిన రాజకీయ సమీకరణాలు

ఈ ఐదేళ్ల కాలంలో జీవీఎంసీ కౌన్సిల్ అనేక నాటకీయ పరిణామాలకు వేదికైంది. తొలి నాలుగేళ్ల పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి అధికార పక్షంగా కొనసాగింది. నగర అభివృద్ధిపై తమదైన ముద్ర వేసే ప్రయత్నం చేసింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత, గత ఏడాది కాలంగా తెలుగుదేశం--జనసేన--బీజేపీ కూటమి సభ్యులు అధికార పక్షంగా బాధ్యతలు చేపట్టారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఒక డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించారు. అయితే, సాంకేతిక కారణాలు, వ్యూహాత్మక ఆలోచనలతో రెండో డిప్యూటీ మేయర్ స్థానంలో ఉన్న వైసీపీకి చెందిన కట్టమూరు సతీష్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టలేదు. ఫలితంగా ఆయన ఐదేళ్ల పాటు తన పదవిలో దిగ్విజయంగా కొనసాగారు.

## - ఎన్నికల నగారా మోగేనా? లేక వాయిదా పడేనా?

రాష్ట్రవ్యాప్తంగా మార్చిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో, జీవీఎంసీకి ఎన్నికలు నిర్వహిస్తారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. భీమిలి, గాజువాక వంటి ప్రాంతాల విలీనం, వార్డుల పునర్విభజన వంటి అంశాల కారణంగా ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ.. మార్చిలోనే ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలోకి జీవీఎంసీ వెళ్లే అవకాశం ఉంది.

# గాజువాక ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య భద్రత..

## - బీమా పాలసీలకు ముందు కొచ్చిన ఐరాజ్ హాస్పిటల్

**పెద గంట్యాడ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు అనుబంధంగా ట్రాఫిక్ పోలీసుల వ్యవస్థను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి గత సంవత్సరం డిసెంబర్ నెలలో ప్రారంభించారు. అప్పటి నుంచి పోలీసులతో పాటు సుమారు 30 మంది ట్రాఫిక్ సోల్జర్స్ ప్రధాన జంక్షన్లలో విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కమిషనర్ ఇచ్చిన స్ఫూర్తితో, విధుల్లో ఉన్న ట్రాఫిక్ సోల్జర్స్‌కు అపద సమయంలో ఆర్థిక రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో హెల్త్ ఇన్సూరెన్స్ మరియు టర్మ్ ఇన్సూరెన్స్ చేయాలనే ప్రతిపాదన తీసుకొచ్చారు. ఈ మేరకు స్థానిక ఇరాజ్ హాస్పిటల్ యాజమాన్యాన్ని సంప్రదించగా, 30 మంది ట్రాఫిక్ సోల్జర్స్‌కు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు అందించేందుకు ముందుకు వచ్చింది. దీనికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా సహకారం అందిస్తోంది. ఎస్‌బీటీ హోటల్‌లో అవగాహన సమావేశం ఈ సందర్భంగా గాజువాక ఎస్‌బీటీ హోటల్‌లో ట్రాఫిక్ సోల్జర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 30 మంది ట్రాఫిక్ సోల్జర్స్, ఇరాజ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, స్టేట్ బ్యాంక్ సిబ్బంది హాజరయ్యారు. ఇరాజ్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ దాళిబోయిన



శ్రీధర్, డాక్టర్ రావు బాబు, డాక్టర్ రమేష్ నాయుడు పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ డిఎన్‌ఏ నరసింహమూర్తి, బిజినెస్ మేనేజర్ పవన్ రాత్ హాజరయ్యారు. సేవలకు భద్రతా కవచం గాజువాక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్, ఎస్ఐ శాంతారావు సమావేశంలో పాల్గొని ట్రాఫిక్ సోల్జర్స్ సేవలను అభినందించారు.

# ఎన్ ఎస్ ఆర్ ఐ టి కాలేజీలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**ఆనందపురం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం శొంఠ్యాం పంచాయతీలో గల ఎన్‌ఎస్‌ఆర్‌ఐటి (ఏ) వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు ఆహ్వానితుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలు సంస్థ శైక్షణిక ప్రతిభ, సృజనాత్మకత, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్. పి . సాలి , ఉపాధ్యక్షులు -- ఆర్ బి



ఈ ఎఫ్ , ఏ ఎమ్ ఐ టి వై ఎడ్యుకేషనల్ గ్రూప్ గౌరవ అతిథిగా మిస్టర్స్ . సుజాత వి.సొల్యూషన్స్ డైరెక్టర్ --హాజరై కార్యక్రమాన్ని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నూతన సాంకేతిక పరిజ్ఞానాలపై దృష్టి సారించి, పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు. శ్రమ, పట్టుదల, విలువల ఆధారిత విద్య ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. శంభు ప్రసాద్ వార్షిక నివేదికను సమగ్రంగా సమర్పించి, 2025--2026 విద్యా సంవత్సరంలో విద్యార్థులు అధ్యాపకులు సాధించిన విశేష విజయాలను వివరించారు. అకాడమిక్ ఫలితాలు, జాతీయ స్థాయి పోటీలు, పరిశోధన కార్యకలాపాలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో సంస్థ ప్రతిష్టను నిలబెట్టే విధంగా విద్యార్థులు పలు పురస్కారాలు సాధించినట్లు ఆయన గర్వంగా తెలియజేశారు. ఇతర విద్యాసంస్థలు నిర్వహించిన వివిధ పోటీలలో కూడా మా విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకోవడం విశేషమని ఆయన పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన అధ్యాపకులను "సేవా" "విశిష్ట సేవా" అవార్డులతో సత్కరించారు. నగదు బహుమతులతో కూడిన ఈ పురస్కారాలు, బోధనలో నైపుణ్యం, పరిశోధనలో ప్రతిభ, విద్యార్థుల మార్గదర్శకత్వంలో చూపిన అంకితభావానికి గుర్తింపుగా ప్రదానం చేయబడ్డాయి. అకాడమిక్, సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంస్థ ప్రత్యేక నగదు బహుమతులు అందజేసింది. ఎక్స్టర్నల్ హ్యాకథాన్లు, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లు, గేట్ విజయాలు, క్రీడా పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలైన విద్యార్థులను వేదికపై ఘనంగా సత్కరించారు. ఈ గుర్తింపు, యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడమే కాకుండా, సమగ్ర వికాసానికి సంస్థ కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. విద్యార్థుల సృజనాత్మక ప్రతిభను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సంగీతం, నృత్యం, నాటికలు సాంకేతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమగ్ర విద్యా దృక్పథంతో జ్ఞానం, నైపుణ్యం, విలువల సమన్వయాన్ని ప్రోత్సహిస్తున్న సంస్థ లక్ష్యాన్ని ఈ వార్షికోత్సవం ద్వారా తెలియపరిచారు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మేనేజ్మెంట్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులకు సంస్థ కృతజ్ఞతలు తెలియజేసింది. ఎన్ ఎస్ ఆర్ ఐ టి ( ఏ ) భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మక విజయాలను సాధిస్తూ, నూతన సాంకేతిక యుగానికి అనుగుణంగా సమాజాభివృద్ధికి తోడ్పడాలని సంకల్పాన్ని వ్యక్తం చేసింది.

# అంగనవాడి టీచర్లు చలో విజయవాడ

## - హెల్పర్లు సంస్థలు పరిష్కారం చేయాలి



**పెద గంట్యాడ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** అంగనవాడి టీచర్లకు,కనీస వేతనం 26000, ఆయాలకు, 20000 పెంచాలని, పెండింగ్‌ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్‌గా మార్చాలని, చట్టబద్ధమైన గ్రాట్యూటీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ చలో విజయవాడ జయప్రదం చేయండని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కుంద్రపు సోమునాయుడు అంగనవాడి మండల కార్యదర్శి కె నారాయణమ్మ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు విస్మరించి అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోగా యాప్ల భారంతో పని ఒత్తిడిని పెంచుతున్నాయని 24 గంటలు యాప్స్ తోనే సరిపోతుంటే ఎప్పుడు పిల్లలకి చదువు చెప్పాలని ప్రశ్నించారు ధరల విపరీతంగా పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీల జీతాలు మాత్రం పెంచడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు అచ్చుతాపురం వరలక్ష్మి, పద్మ, జయ, సత్యవతి, నారాయణమ్మ, అంబిక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# సెంట్రల్ జైలులో ముగిసిన శిక్షణ తరగతులు

## - ముఖ్యఅతిథిగా జైలు శాఖ ఐజి డా.ఐ.శ్రీనివాసరావు



**ఆరిలోవ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ న్యూఢిల్లీ నిర్వహించిన మూడు రోజుల "జైలు పరిపాలనలో నాయకత్వం" శిక్షణా కార్యక్రమం, విశాఖపట్నం కేంద్ర కారాగారములో విజయవంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్ జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం 2026 ఫిబ్రవరి 25 నుండి 27 వరకు నిర్వహించబడింది. చివరి రోజున రుచా మిశ్రికోట్కర్, న్యాయ విద్యా పరిషత్ లా కాలేజీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ లా, విశాఖపట్నం. "జైలు సంస్కరణల్లో నాయకత్వం" అంశంపై లోతైన సాంకేతిక సెషన్ నిర్వహించారు. ఈ సెషన్‌లో సంస్కరణాత్మక - పునరావాస దృక్పథం, సున్నిత వర్గాల ఖైదీల నిర్వహణ, మానవ హక్కుల అనుసరణ, అలాగే సంస్థాగత ఉత్తమ ఆచరణల ద్వారా పునరాపరాధాన్ని తగ్గించడంలో నాయకత్వ పాత్ర వంటి అంశాలపై దృష్టి సారించారు. అనంతరం, పాల్గొన్న అధికారులను గ్రూప్ లుగా విభజించి "నా జైలుకు నాయకత్వ కార్యాచరణ ప్రణాళిక" అనే అంశాన్ని కేటాయించారు. కస్టడీ పరిపాలన సవాళ్లు, అత్యవసర సిద్ధత, సిబ్బంది ప్రోత్సాహం, క్రమశిక్షణ నిర్వహణ, సంస్కరణాత్మక కార్యక్రమాలు వంటి అంశాలపై నిర్మిత గ్రూప్ చర్చలు జరిపి, కార్యాచరణాత్మక వ్యూహాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు సిద్ధం చేశారు. వాలెడిక్టరీ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ జైళ్ళ, సంస్కరణ సేవల ఇన్‌స్పెక్టర్ జనరల్ అఫ్ ప్రిజన్స్ డా. ఐ. శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అధికారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైలు పరిపాలనలో మార్పు తీసుకువచ్చే నాయకత్వం, నైతిక పరిపాలన, ముందస్తు సంక్షోభ నిర్వహణ ప్రాముఖ్యతను ఆయన ప్రస్తావించారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం తమ సంస్థల్లో కొలిచే విధమైన మెరుగుదలలుగా మారాలని అధికారులను ప్రోత్సహించారు. కోర్స్ డైరెక్టర్ డా. ఐ. శ్రీనివాస రావు, ఇన్‌స్పెక్టర్ జనరల్ అఫ్ ప్రిజన్స్, ఆంధ్రప్రదేశ్ కోర్స్ కోఆర్డినేటర్ శ్రీ యం. మహేష్ బాబు పర్యవేక్షణాధికారి, అధికారుల చురుకైన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంస్కరణాత్మక నాయకత్వాన్ని బలోపేతం చేయడం మరియు జైలు పరిపాలన ప్రమాణాలను మరింత మెరుగుపరచాలనే కట్టుబాటుతో ముగిసిందని పేర్కొన్నారు.

# జనవరి క్రైం రికవరీ మేళా..

- నేరాలపై పోలీసుల ఉక్కుపాదం - 45 కేసులలో 76 మంది అరెస్ట్ - రూ.1.02 కోట్ల ఆస్తి స్వాధీనం - 420 మిస్సింగ్ మొబైళ్ల రికవరీ బాధితులకు అప్పగింత







**విశాఖ క్రైం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** జనవరి 2026 నెలలో విశాఖ నగర పరిధిలో నమోదైన ఆస్తి సంబంధిత నేరాలపై నగర పోలీసులు కఠిన చర్యలు తీసుకుని గణనీయ విజయాలు సాధించారు. మొత్తం 69 ఆస్తి నేరాలు నమోదవగా,వాటిలో 45 కేసులను ఛేదించి 76 మంది నిందితులను అరెస్ట్ చేశారు. కేసులతో పాటు మిస్సింగ్ మొబైల్ ఫోన్లు కలిపి మొత్తం రూ.1,02,79,845 విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. నగర పోలీసు కమిషనర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ప్రత్యేక క్రైం బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలు వినియోగిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. నేరాల నియంత్రణలో ఉప పోలీసు కమిషనర్ (నేర విభాగం) పర్యవేక్షణలో ఈ విజయాలు సాధించనట్లు సీపీ శంఖబత్రబాగ్చి తెలిపారు. కేసుల వివరాలు ఛేదించడంలో క్రైం పోలీసులు విజయం సాధించారు.జనవరి నెలలో 45 కేసుల్లో దోపిడీ -- 2 పగటి ఇళ్ల చోరీలు -- 4 రాత్రి ఇళ్ల చోరీలు -- 5 లాగుడు దోపిడీలు -- 4 ద్విచక్ర వాహనాల చోరీలు -- 2 విద్యుత్ తీగల దొంగతనాలు -- 3 జేబుదొంగతనం -- 1 సాధారణ దొంగతనాలు -- 24 స్వాధీనం చేసిన ఆస్తి బంగారం -- 378.02 గ్రాములు వెండి -- 1041.84 గ్రాములు (సుమారు 1.08 కిలోలు) నగదు -- రూ.21,37,200 మోటార్ సైకిళ్లు -- 2 మొబైల్ ఫోన్లు -- 423 (వాటిలో 3 దొంగిలించినవి, 420 మిస్సింగ్ ఫోన్లు) కెమెరా (లెన్స్‌తో) -- 1 కోడి పక్షులు -- 25 బ్యాలెట్ పెట్టెలు -- 7 కేసుల ద్వారా స్వాధీనం చేసిన ఆస్తి విలువ రూ.39,79,845 కాగా, మిస్సింగ్ మొబైల్ ఫోన్ల విలువ రూ.63 లక్షలు. మొత్తం విలువ రూ.1,02,79,845. నివారణ చర్యలు జనవరి నెలలోనే 364 నేర అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ముఖ్యంగా గృహాల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలనే అంశంపై అవగాహన కల్పించారు. నేర ప్రబల ప్రాంతాల్లో పగలు--రాత్రి ప్రత్యేక గస్తీ నిర్వహించారు. ఒంటరి ప్రాంతాల్లో డ్రోన్ నిఘా కొనసాగిస్తున్నారు. మొబైల్ ఫోన్ల పునరుద్ధరణలో ప్రత్యేక ఫలితాలు ఈ నెలలోనే 420 మొబైల్ ఫోన్లు (రూ.63 లక్షల విలువ) యజమానులకు తిరిగి అందించారు. ఇప్పటివరకు మొత్తం 9,295 మొబైల్ ఫోన్లు (రూ.13.94 కోట్లు విలువ) పునరుద్ధరించినట్లు పోలీసులు వెల్లడించారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక దరఖాస్తు వ్యవస్థ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రత్యేక దళాల కృషి, సాంకేతిక దర్యాప్తు, నిరంతర గస్తీ చర్యల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని సీపీ శంఖబత్రబాగ్చి తెలిపారు.

# త్రాగునీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించండి

: జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని 98 వార్డులకు గోదావరి, రైవాడ, గోస్తని, తాటిపూడి, మేఘాద్రి గెడ్డ తదితర వనరుల నుండి నీటిని శుద్ధి చేసి విశాఖ నగర ప్రజలకు మున్సిపల్ కొళాయిల ద్వారా నిత్యం సరఫరా చేయడం జరుగుతోందని త్రాగు నీటి వినియోగంలో విశాఖ నగర ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ వివరిస్తూ జివిఎంసి నిత్యం మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అయ్యే నీరు కలుషితం (కాలుష్యం చెందిన) అయితే ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన హానికరం. విరేచనాలు, వాంతులు, జ్వరం వచ్చే అవకాశము ఉన్నదని, కాబట్టి నగర ప్రజలు క్రింది జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించవలసిందిగా విజ్ఞప్తి చేసారు. కాలువల గుండా వెళ్లే పైపులైన్లను గుర్తించి, అవసరమైతే వెంటనే మార్చడం ద్వారా నీరు కలుషితం కాకుండా జీవీఎంసీ చర్యలు తీసుకుంటున్నామని, దీని నిమిత్తం జీవీఎంసీ లో కాలువలు దాటి వెళ్తున్న 448 నీటి పైప్ లై న్లు మార్చుటకు రూ.4.00 కోట్లతో పనులు చేపడుతున్నామన్నారు. ప్రతి రోజు సుమారు 2500 నుండి 3000 వరకు ఎఫ్ ఆర్ సి వాటర్ టెస్టులు నిర్వహించి త్రాగునీటి నాణ్యతను, జీవీఎంసీ మొబైల్ వాన్ ద్వారా త్రాగునీటిని ఆయా ప్రాంతాలలోనే ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నామన్నారు. ప్రతి 3 నెలలకు నీటి శుద్ధి కేంద్రాలు మరియు రిజర్వాయర్లను, ప్రతి 15 రోజులకు ఒకసారి స్కవర్ వాల్వ్‌లు ఓపెన్ చేసి పైపులైన్లను శుభ్రపరుస్తున్నామన్నారు. ప్రజల నుండి ఎప్పటికప్పుడు పిర్యాదులు స్వీకరించుటకు 24ఇ7 ఫిర్యాదుల విభాగమును జివిఎంసి నందు ఏర్పాటు చేయడమైనదని, నీటి సరపరాలో సమస్యలు ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 కు లేదా 0891-2746672 ఫోన్ నెంబర్ కు పిర్యాదులు చేయవచ్చునని కమీషనర్ తెలిపారు. ప్రజలు నీటి వినియోగంలో, శుభ్రతలో తప్పనిసరిగా ఈ క్రింది జాగ్రత్తలను పాటించాలని కమీషనర్ సూచించారు. ఇంటిలో వాటర్ ఫిల్టర్ / ఆర్వో ఫిల్టర్ ఉంటే క్రమం తప్పకుండా శుభ్రపరచాలి. నీటి నిల్వ పాత్రలను దుమ్ము, దోమలు, పురుగులు పడకుండా మూత పెట్టి ఉంచాలి. శుభ్రపరచిన గ్లాసులు, బాటిళ్లు మరియు పాత్రలతోనే నీరు త్రాగాలి మరియు నిల్వ చేయాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ప్రతి ఇంటి లేదా అపార్ట్మెంట్‌లోని ఓవర్ హెడ్ ట్యాంక్ మరియు సంప్‌ను 2--3 నెలలకు ఒకసారి శుభ్రపరచాలి. తమ ప్రాంతాలలో త్రాగునీటి పైపులైన్లలో లీకేజీలు గమనించినచో, నీటి వృథా మరియు కలుషితాన్ని నివారించేందుకు వెంటనే సంబంధిత నీటి సరఫరా అధికారులకు తెలియజేయాలి. కొళాయి ద్వారా సరఫరా అయ్యే నీటిలో రంగు, రుచి లేదా వాసనలో మార్పులు గమనించినచో వెంటనే స్థానిక నీటి సరఫరా అధికారులకు సమాచారం ఇవ్వాలి. వ్యక్తిగత కొళాయిల పైపులైన్లు కాలువల గుండా పోకుండా, త్రాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలి. డ్రెయినేజీ నీరు త్రాగునీటిలో కలవకుండా జాగ్రత్తపడాలి. చెత్తను నీటి వనరుల దగ్గర వేయకూడదు. విరేచనాలు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నచో వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

# విశాఖలో నేటి నుంచి సెలబ్రిటీ క్రికెట్ జోష్

- ఏసీఏ,వీడీసీఏ వేదికగా నేటి నుంచి తారల క్రికెట్ మహాసమరం
- 110 మంది ప్రముఖులతో 7 జట్ల పోటీలు
- చారిటీ కోసం తారల సమరం
- రెండు రోజుల పాటు ఉచిత ప్రవేశం





**విశాఖ స్పోర్ట్స్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** విశాఖ నగరం మరోసారి క్రీడా సంబరాలకు వేదిక కాబోతోంది. నేటి నుంచి రెండు రోజుల పాటు మధురవాడలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఏసీఏ--వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీలు ఘనంగా జరగనున్నాయి. సినీ తారలు, టీవీ ప్రముఖులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు కలిసి బరిలోకి దిగుతూ అభిమానులాల్లో జోష్ నింపనున్నారు. విశాఖలోని డాల్ఫిన్ హోటల్ లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో హీరోలు శ్రీకాంత్, తరుణ్, సుధీర్ బాబు తదితరులు పోటీల వివరాలు వెల్లడించారు. మొత్తం 7 జట్ల నుంచి సుమారు 110 మంది సెలబ్రిటీలు ఈ టోర్నీలో పాల్గొంటారని తెలిపారు. టాలీవుడ్ నటులతో రెండు జట్లు, టీవీ నటులతో రెండు జట్లు, అలాగే పోలీసులు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకులతో ఒక్కో జట్టు చొప్పున పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ మ్యాచ్‌ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థుల విద్య, ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు ఇతర దాతృత్వ కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. విశాఖను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు.సెలబ్రిటీ లీగ్ నిర్వాహకుడు రాంబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్యే గంటా సూచనతో ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఐపీఎల్ తరహాలో మ్యాచ్‌లను రూపకల్పన చేశామని, మొదటి రోజు మూడు జట్లు తలపడతాయని వివరించారు. రెండు రోజుల పాటు సినీ తారల సందడి, ఉత్కంఠభరిత పోటీలు అభిమానులను అలరించనున్నాయి. విశాఖ ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.




## అనకాపల్లి 1539/5 భూమి వివాదం

### - ఆరోపణలు--వివరణలు




**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నార్త్--2 గ్రామ సర్వే నెంబర్ 1539/5లో గల ఎ.2.49 ఎకరాల భూమిపై గత కొన్ని రోజులుగా రాజకీయంగా చర్చ నడుస్తున్న నేపథ్యంలో, ఈ వ్యవహారం రెండు వర్గాల ఆరోపణలు--ప్రతిఆరోపణలతో ముదిరింది. ఇటీవల వైసిపి నేతలు నిర్వహించిన మీడియా సమావేశంలో, ఈ భూమి దేవాదాయ శాఖకు చెందిందని, దానిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. భూమి విలువ సుమారు రూ.100 కోట్లకు పైగా ఉంటుందని, 22–ూ నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియలో అవకతవకలు జరిగాయని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంసీబీఐ దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అయితే, మరోవైపు జిల్లా రెవెన్యూ అధికారులు ఈ ఆరోపణలను ఖండిస్తూ వివరణ ఇచ్చారు. వారి ప్రకారం, సర్వే నెంబర్ 1539/5 మొత్తం ఎ.2.49 ఎకరాలు 22ూ(1)జ కింద దేవాదాయశాఖ భూమిగా నోటిఫై అయి ఉన్నాయని తెలిపారు. 1989లో బెల్లం మార్కెట్ యార్డ్ స్థాపన కోసం ఈ భూమిలోని ఎ.1.38 ఎకరాలు ఇతర సర్వే నెంబర్లతో పాటు భూ అధిగ్రహణ చేయబడినట్లు రికార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. భూ అధిగ్రహణకు చెందిన ఆ భూమి 22ూ(1)దీ కింద నమోదు కాలేదని గుర్తించి, రికార్డుల సరళీకరణ కోసం జిల్లా రిజిస్ట్రార్‌కు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. దేవాదాయ భూములు ఎటువంటి అన్యాక్రాంతం కాలేదని స్పష్టం చేశారు. ఈ వివాదం నేపథ్యంలో రాజకీయ వర్గాలు, రెవెన్యూ అధికారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. భూమి స్వరూపం, 22–ూ జాబితా నమోదులు, గత దరఖాస్తుల పరిస్థితి వంటి అంశాలపై స్పష్టత కోసం ఉన్నతస్థాయి పరిశీలన అవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్ లో ఈ కలయిక జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను స్పీకర్ అయ్యన్నపాత్రుడు కు అందజేసి, వివాహ వేడుకకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం

### - స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి అనిత

### - ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్యక్రమాలు





**ఉపమాక, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక కళ్యాణం నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు మంత్రికి బహుకరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళ్యాణ వేదిక వద్ద కోలాటం, భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన చిన్నారి వెంకట సాయి గాయత్రి చేసిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ నృత్య కళాకారులను మంత్రి అభినందించి సత్కరించారు. మహిళల మధ్య కూర్చొని ప్రదర్శనలు తిలకిస్తూ, చిన్నారులతో ముచ్చటించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. మంత్రి అనిత గారి ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి, భక్తులకు స్వయంగా మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు కొప్పిశెట్టి బుజ్జి,కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో జీడి పంటను గుర్తించాలి

### - జీడి పిక్కకు కేజీ 200/ రూపాయలు ఇవ్వాలి




**వి.మాడుగుల, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** జాలంపల్లి పంచాయతీ లో కోండవీది.కామకూటం. గ్రామాలలో కేజీ జీడీ పిక్కలకు ప్రభుత్వ మద్దతు ధర 200/ రూ,,ఇవ్వాలని రాష్ట్రంలో జీడి పంటను గుర్తించాలని జీడి పిక్కల ధర నిలకడగా ఉండాలని దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి గిట్టు బాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కోండవీదీ.కామకూటం.గ్రామాలలో గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు విరిగి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి. ఇరట.నరసింహమూర్తి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కే. భవాని. పల్గోని మాట్లాడారు జీడి పిక్కలు 80 కేజీల బస్తా 18000 మద్దతు ధర ఇవ్వాలి. రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జీడి పంట విస్తరణకు మరియు నిర్వహణకు గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలి. జీడి తోటలలో అంతర కృషి పరికరాలు ఉచితంగా రైతులకు అందించాలి. జీడి పరిశోధన కేంద్రాలు ప్రాంతాల వారీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా జీడి తోట అభివృద్ధికి రైతులకు జీడి తోటలలో పనులు కల్పించాలి. జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలి. రైతు వారి సాగు విస్తీర్ణం నమోదు చేసి జీడి పంటకు వాతావరణ భీమా అమలు చేయాలి. జీడిపంట ప్రాంతాల్లో జీడి పిక్కలు జీడి పండ్లు ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతు న్నారని తెలిపారు ప్రభుత్వం వరి, చెరకు, పత్తి మొదలగు పంటలకు మద్దతు ధర ప్రకటిస్తుందని కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడం.అన్యాయమన్నరు అసెంబ్లీ సమావేశాల్లో జీడీ మద్దతు ధర నిలకడగా ఉండాలని. మార్కెట్ సౌకర్యం కోసం చర్చించాలని కోరారు నాన్ షెడ్యూల్డ్ గిరిజన, తీర ప్రాంతంలో నీటి వనరులు లేని మెట్ట ప్రాంతంలో జీడి పంట ప్రధానమైన వాణిజ్య సాగుగా రైతులు పండిస్తున్నారని తెలిపారు జీడి పంట విస్తరణ, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద పెట్టాలని ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో. జీడి రైతుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని జీడి పిక్కల గిట్టుబాటు ధర, జీడిపిక్కల ధర నిలకడగా ఉండాలని మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు ఈ కార్య క్రమంలో కోట.రాము.తోకల.కోండమ్మ. సోమల.రాజేశ్వరి. నంద్యల.సంద్య. సోమల అప్పారావు.బురుగు.పోతురాజు.కోట.అప్పారావు. లంకెల.రాజు. జీడి రైతులు రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## నూకాలమ్మ ఆలయం ప్రారంభోత్సవాలకు రామ్మికి ఆహ్వానం



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారు గవరపాలెం, అమ్మవారి, పండగ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొంది మాజీమంత్రి , అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ నేతృత్వంలో మార్చి 8న అమ్మవారి పునర్నిర్మాణ కలశ స్థాపన, ప్రతిష్ట మహోత్సవములలి సందర్భంగా జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి కి ఆహ్వాన పత్రికను దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు,కాంద్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, దేవస్థాన సిబ్బంది కలసి అందజేశారు.




# సీఎం చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం


సీఎం పర్యటనకు హెలిపాడ్ సిద్ధం చేస్తున్న అధికారులు


సీఎం పాల్గొనున్న ప్రజా వేదిక



**చీపురుపల్లి ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అధికారులు అంతా సిద్ధం చేశారు. చంద్రబాబు ముందుగా శనివారం ఉదయం తొమ్మిది గంటలకు విజయవాడ ఎయిర్ పోర్టులో బయల్దేరి 11 గంటల సమయంలో రావివలస పంచాయతీ పరిధిలోని పైలపేట వద్దగల ప్రైవేట్ లే అవుట్ లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక, కార్యకర్తలతో మాటామంతీ, ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు. చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెచ్ వివి వాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు.

**అధికార యాంత్రాంగం ఉరుకులు :** శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీలో పైలపేట గ్రామానికి రానున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో క్షణం తీరిక లేకుండా పనులను పర్యవేక్షించారు. చీపురుపల్లి పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామానికి సమీపంలో అధికారులు గుర్తించిన ఓ ప్రైవేటు లే అవుట్ స్థలంలో సీఎం హెలికాప్టర్ ద్వారా దిగనున్నారు.

ఇందుకు అవసరమైన హెలిప్యాడ్ నిర్మాణాన్ని ఆర్ అండ్ బీ శాఖాధికారులు పూర్తి చేశారు. దీనికి సమీపంలో వ్యక్తిగత టాయిలెట్లు ఉండడంతో వాటిని తొలగించి మరోచోట ఏర్పాటు చేయాలని ఎస్ఎసీజీ అధికారులు సూచించారు. హెలిప్యాడ్ వద్ద బందోబస్తు విధుల్లో ఉండే సిబ్బంది వివరాలను స్పెషల్ సెక్యూరిటీ గ్రూపు అధికారులు నమోదు చేసుకున్నారు. పోలీసు ఉన్నతాధికారులతో సహా మొత్తం 1200 మంది పోలీసు సిబ్బందితో ముఖ్యమంత్రి బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ దిగగానే మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతించాక సీఎం నేరుగా కాన్వాయ్లో చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి వెళ్లనున్న నేపథ్యంలో కాన్వాయ్ వాహనశ్రేణి రిహార్సల్ జరిగింది. గ్రామ ప్రజావేదిక, నియోజకవర్గ కార్యకర్తల సమావేశ ప్రాంగణాలను జిల్లా కలెక్టరు రాంసుందర్ రెడ్డి, జేసీ సేదుమాదవన్‌తో చర్చించి పలు సూచనలు చేశారు. వాహన పార్కింగ్ గుర్తించిన స్థలాన్ని కలెక్టరు, జేసీలు ఆర్డీఓ ప్రమీలాగాంధీతో కలిసి పరిశీలించారు.

## వసతి గృహాల్లో శుద్ధ జలాలపై కఠిన పర్యవేక్షణ

**– ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ తప్పనిసరి: ఎంపీడీవో ఎస్.రామకృష్ణ**



**బాడంగి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామీణ ప్రాంతాలు, బాలురు--బాలికల వసతి గృహాల్లో కలుషితం లేని త్రాగునీటిని నిరంతరం అందించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, హాస్టల్ వార్డెన్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్న ఈ సమావేశంలో త్రాగునీటి భద్రతపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులు, సుమ్పలను నిరంతరం శుభ్రపరచాలని, క్లోరినేషన్ ప్రక్రియను క్రమబద్ధంగా అమలు చేయాలని సూచించారు. త్రాగునీటి నమూనాలను నిర్దిష్ట వ్యవధిలో పరీక్షించి నివేదికలు సమర్పించాలన్నారు. పైప్‌లైన్ లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, పీడబ్ల్యూ స్కీమ్స్ సక్రమంగా పనిచేయాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల ఆరోగ్యంతో రాజీ పడే పరిస్థితులు తలెత్తకూడదని స్పష్టం చేశారు. అదనంగా హౌస్ టాక్స్ వసూళ్ల పురోగతి, యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఈ-కేవైసీ ప్రక్రియ, ఉగాది సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన గృహ నిర్మాణ లక్ష్యాల సాధనపై సమీక్షించారు. శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఎంపీడీవో ఆదేశించారు.

## సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి



**గుర్ల, ఫిబ్రవరి27 (మేజర్ న్యూస్) :** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీలో పైలపేట గ్రామానికి రానున్న నేపథ్యంలో మండల టిడిపి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనీ విజయవంతం చేయాలని మండల నేతలు వెన్నె సన్యాసినాయుడు, తిరుమల రాజు కిరణ్ కుమార్, చనమల్ల మహేష్ కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నేడు ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు పైల పేట రానున్నారని తెలిపారు. అక్కడ ఎన్ టి ఆర్ బరోసా పింఛన్లు పంపిణీ చేస్తారని అనంతరం ప్రజా వేదికలో ప్రజలనుద్దేశించి ప్రసంగించను న్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ముఖ్య నేతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## భోగాపురం భూములను ఇచ్చేది లేదు

గొంతు చీల్చుకొని చెబుతున్నాం – విమానాశ్రయానికి 900 ఎకరాలను ఇచ్చిన మాపై పిడుగుద్దులా

– అభివృద్ధి పేరుతో భూములను లాక్కోవద్దు – భోగాపురంలో 21వ రోజుకు చేరిన రైతుల నిరసనలు





**భోగాపురం, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** భోగాపురం మండలంలో అభివృద్ధి పేరుతో రైతులను రోడ్ల మీదకి లాగొద్దని, ఇప్పటికే విమానాశ్రయానికి 900 ఎకరాలను ఇచ్చిన మాపై కనికరం చూపించకుండా కళ్ళల్లో కారం కొట్టడం అంటే ఇదేనేమో అంటూ భోగాపురం రైతులు మరో మారు ఆవేదన వ్యక్తం చేశారు. మనభూమి మన హక్కు నినాదంతో 21 రోజులుగా చేపడుతున్న నిరసనలను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విలేకరుల సమావేశంలో అభ్యర్థించారు. భోగాపురం మండల కేంద్రంలో ఉన్న తూర్పు, పడమర ఖండాలకు చెందిన రైతుల భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేదే లేదని మేజర్ పంచాయతీకి చెందిన నాయకులు, రైతులు వారి అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పటికే ఈ విషయాన్ని జిల్లా రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లామని, చీపురుపల్లి మండలం రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరుతామంటూ వారంతా తెలిపారు. సన్న, చిన్నకారు రైతులు ఈ భూములపైనే ఆధారపడి ఉన్నారని, పదుల సంఖ్యలో ఉన్న చెరువులు, సాగునీటి కాలువల ఆధారంగా పంటలు పండించి జీవనోపాధి పొందుతున్నారని వ్యక్తం చేశారు. ఇది కేవలం మనవి తోనే చెప్తున్నామని దీనిపై ప్రభుత్వంతోపాటు అధికారులు స్పందించాలని వారంతా కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరు సుభోషణరావు, పడాల శ్రీనివాసరావు, ఉదయబాబు, గుండపు సూరిబాబు, వరుపుల గిరి, అడపా ప్రసాద్, అడ్డగర్ల రమేష్, అడ్డగర్ల వెంకటరావు, గుండపు నానాజీ, రాంజీన్ని శ్రీను, వరుపుల సుధాకర్, కోలా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో పలు గ్రామాలను సందర్శించిన ఎంపీడీఓ



**లక్క వరపు కోట ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** మండలం లోని పలు గ్రామాలను నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎంపీడీఓ అల్లు భాస్కర రావు శుక్రవారం సందరించారు. ఈ సందర్భంగా గొలజాం ఎల్‌కెఎస్ పురం సచివాలయాలను సందర్శించి రికార్డులు పరిశీలించి ఉద్యోగులు విధులు సక్రమంగా నిర్వహించాలి అని ఎటువంటి అలక్ష్యం వహించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సూచించారు. ఈ రెండు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు ఈ కార్యక్రమం లో సచివాలయం ఉద్యోగులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# గెలాక్సీ క్రీడా జట్టు విజయం..

**- వైజాగ్ కోల్ట్స్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపు - హేమంత్ రెడ్డి అద్భుత ప్రదర్శనతో కప్ సొంతం - ఏడు వికెట్లు, అర్ధశతకంతో మ్యాచ్ మలుపు - 142 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా చేధించిన గెలాక్సీ - బహుమతుల వేదికపై విజేతలకు ఘన సన్మానం**




**మధురవాడ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** విశాఖ మధురవాడ లో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఏసిఏ-వీడీసిఏ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన 12వ యుసిసి క్రికెట్ పోటీల తుదిపోరులో గెలాక్సీ క్రీడా టోర్నమెంట్ అద్భుత ప్రదర్శనతో కప్పును సొంతం చేసుకుంది. వైజాగ్ కోల్ట్స్ జట్టును ఆరు వికెట్ల తేడాతో ఓడించి కొత్త విజేతగా నిలిచింది. టాస్ గెలిచిన వైజాగ్ కోల్ట్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. గెలాక్సీ బౌలర్ల కట్టుదిట్టమైన బంతి వేయింపులకు తట్టుకోలేక 19.4 ఓవర్లలో 141 పరుగులకు మొత్తం జట్టు ఆలౌట్ అయింది. జి. మనీష్ 33 బంతుల్లో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదుతూ 33 పరుగులు సాధించగా, రోనీ 26 పరుగులు చేశాడు.గెలాక్సీ జట్టుకు హేమంత్ రెడ్డి బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. వరుసగా మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ నమోదు చేయడమే కాకుండా మొత్తం ఏడు వికెట్లు పడగొట్టి కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చి ప్రత్యర్థి జట్టును కుదేలు చేశాడు. 142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గెలాక్సీ జట్టు 16.4 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. హేమంత్ రెడ్డి 30 బంతుల్లో ఐదు ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదుతూ 53 పరుగులతో జట్టును గెలుపు దిశగా నడిపించాడు. పాండురంగరాజు 15 బంతుల్లో 33 పరుగులు సాధించి కీలక పాత్ర పోషించాడు. వైజాగ్ కోల్ట్స్ తరఫున ఎస్.వి. రాహుల్ 14 పరుగులకు రెండు వికెట్లు తీశాడు. పురస్కారాల పరంపర మ్యాచ్ ఉత్తమ ఆటగాడిగా హేమంత్ రెడ్డి ఎంపికయ్యాడు. తుదిపోరులో ఉత్తమ ఆటగాడి బహుమతిని కూడా అతనే అందుకున్నాడు. ఉత్తమ బౌలర్‌గా జి. మనీష్ (వైజాగ్ కోల్ట్స్), ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా వైజాగ్ బ్లూస్‌కు చెందిన హార్దిక్ ఎంపికయ్యారు. టోర్నమెంట్ ఉత్తమ ఆటగాడిగా గెలాక్సీ జట్టుకు చెందిన పైలా అవినాష్ నిలిచాడు. బహుమతి ప్రదాన కార్యక్రమంలో పీవీఆర్ ప్రశాంత్, ఎంఎస్ కుమార్ (ఏసిఏ క్రీడా అభివృద్ధి విభాగం ప్రధాన నిర్వాహకుడు), జెకెఎం రాజు (స్టేడియం ఇంచార్జ్), ఆర్‌విసిహెచ్ ప్రసాద్ (ఏసిఏ రంజీ ఎంపిక కమిటీ అధ్యక్షుడు) హాజరై విజేతలకు అభినందనలు తెలిపారు. ఆటగాళ్ల పోరాట పటిమతో ప్రేక్షకులు ఉత్సాహభరిత క్రీడా వాతావరణాన్ని ఆస్వాదించారు. గెలాక్సీ జట్టు సమిష్టి కృషితో ఈ విజయం సాధించడం విశేషంగా నిలిచింది.

# కార్మికులకు పూర్తి జీతాలు ఇవ్వాలి

**పెద గంట్యాడ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు పూర్తి జీతాలు చెల్లించాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె అయోధ్య రామ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. స్టీల్ కార్మికులుకు పూర్తి జీతాలు చెల్లించాలనే ప్రధాన డిమాండ్ తో స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో వేలాదిమంది కార్మికులు తమ నిరసనను తెలియజేస్తూ సంతకాలు చేశారు. ఆపత్తులను నేడు స్టీల్ ఉన్నత యాజమాన్యానికి స్టీల్ సిఐటియు ఉక్కు శిక్షణ కేంద్రం సమావేశ మందిరంలో అందజేశారు. ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె అయోధ్యరామ్ మాట్లాడుతూ నేడు స్టీల్ ప్లాంట్లో ఉత్పత్తి తగ్గడానికి కారణం ఉన్నత యాజమాన్యం అనుసరించిన అనాలోచిత నిర్ణయాలే కారణమని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు న్యాయంగా రావలసిన వేతనాలపై కార్మిక ఉన్నత అధికారులు యాజమాన్యాన్ని ఆదేశించిన వైఖరిలో ఎటువంటి మార్పు రాకపోవడం నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన వివరించారు. కార్మికులు 2012, అధికారులు 2007 జీతాలను తీసుకుంటున్నారని వాటిలో కూడా కోతలు విధిస్తే కుటుంబ పోషణ ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. సహనానికైనా ఒక హద్దు ఉంటుందని ఆ హద్దు మీరి నేడు యాజమాన్యం చట్టాలు ఉల్లంఘిస్తూ నిరంకుశ నిర్ణయాలతో కార్మికులను బానిసలుగా చూడటం మంచిది కాదని ఆయన హితవుపలికారు. ఇప్పటికైనా ఉన్నత యాజమాన్యం తమ వైఖరిని మార్చుకొని పునరాలోచించి కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు యు రామస్వామి మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలు కాకుండానే స్టీల్ యాజమాన్యం ఇక్కడ వాటి అమలుకు ఒక ప్రయోగశాల గా స్టీల్ ప్లాంట్ ను మారుస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. స్టీల్ తయారీకి అవసరమైన ముడి పదార్థాలను ఉన్నత యాజమాన్యం సకాలంలో అందిస్తే ఉత్పత్తి చేయడానికి స్టీల్ కార్మికులు సంసిద్ధంగా ఉన్నామని నిరూపించామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల త్యాగాన్ని



గాని, అంకిత భావాన్ని గాని గుర్తించని యాజమాన్యం మొండి వైఖరితో పరిశ్రమలో అశాంతిని సృష్టించి కార్మికులను భయాందోళనకు గురి చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూడడం దురదృష్టకరమని ఆయన అన్నారు. యాజమాన్యం తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. స్టీల్ జిఎం (హెచ్ఆర్) మధుసూదన్ గారు మాట్లాడుతూ స్టీల్ ఉత్పత్తికి ఎటువంటి అంతరాయం కలగకుండా మీరు చేసిన ఈ సంతకాల సేకరణ పతులను ఉన్నత యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు. సమస్య తీవ్రతను నేను అర్థం చేసుకున్నానని ఉన్నత యాజమాన్యానికి మీ ఆవేదనను తెలియజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారి డాక్టర్ రాధిక గారు, స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, పుల్లారావు, టి వి కె రాజు, బి మహేష్, యు మరిడయ్య, బి ఎన్ మధుసూదన్, బి తౌడన్న, వి ప్రసాద్, అప్పలరాజు, పవన్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## మండలంలో స్వర్ణ గ్రామాల జిల్లా ఇంచార్జ్ ఆఫీసర్

**- ఉషారాణి పర్యటన**

**అనందపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** ఆనందపురం మండలంలో స్వర్ణ గ్రామాలకు జిల్లా ఇన్చార్జ్ ఆఫీసర్ స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డ్ ప్రత్యేక అధికారి ఉషారాణి గ్రామాలను సందర్శించారు అనంతపురం వేములవలస వెల్లంకి సచివాలయం స్వర్ణ గ్రామంలో తనిఖీ నిమిత్తం రికార్డులు పరిశీలన సకాలంలో బయోమెట్రిక్ హాజర యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పి4 లబ్ధిదారులకు అక్షర ఆంధ్రపై రివ్యూ, పనితీరు పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు మండల స్వర్ణ గ్రామ అధికారి జిఏవి శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.



# గాజువాక స్టేషన్ ను సందర్శించిన సీపీ..

**- ఆకస్మిక తనిఖీలు - శుభ్రత, పెండింగ్ కేసులపై కఠిన ఆదేశాలు**



**పెద గంట్యాడ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి గురువారం సాయంత్రం గాజువాక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. స్టేషన్ పరిసరాలు,రికార్డులు, సిబ్బంది విధులు, ప్రజలకు అందుతున్న సేవలను నిశితంగా పరిశీలించారు. శుభ్రతపై ప్రత్యేక దృష్టి స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రదేశాలను వ్యర్థాలతో నింపకుండా శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మరుగుదొడ్లు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో తగిన సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. పెండింగ్ కేసులపై సమీక్ష పెండింగ్ కేసులను తక్షణం పరిష్కరించాలని, అన్ని రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నవీకరించబడినట్లుగా ఉండాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరించారు. ఫిర్యాదుదారులతో వ్యవహారశైలి స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది ఎలా స్పందిస్తున్నారో తెలుసుకున్నారు. ప్రజలను మర్యాదగా కూర్చోబెట్టి వారి సమస్యలను శ్రద్ధగా వినాలని, పారదర్శకంగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేర నియంత్రణపై కఠిన చర్యలు రౌడీ షీటర్లు, అనుమానితుల ప్రతి కదలికపై నిఘా ఉంచాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుని స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి విక్రేత కూడా ఉండకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో అధికార దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన కమిషనర్, ప్రతి పోలీసు అధికారి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## క్రీడలతో శారీరక-మానసిక ఉల్లాసం



**అరకులోయ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** క్రీడలతో శారీరక,మానసిక ఉల్లాసం కలుగుతుందని మండలంలోని చినలబుడు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మొష్య.రాజ్ కుమార్ అన్నారు. అరకులోయ మండలం, చినలబుడు గ్రామ పంచాయతీకి చెందిన తురాయిగుడ-కరాయిగుడ గ్రామంలో వచ్చేనెల రెండవ తేదీ సోమవారం భక్తిశ్రద్ధలతో అలెక్ మహిమ బాలాలీలా జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు.ఈ జాతర మహోత్సవం జరుగుతున్న శుభ సందర్భంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించ తల పెట్టామన్నారు.జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు,చినలబుడు పంచాయతీ పాలకవర్గ సభ్యుడు మొష్య.రాజ్ కుమార్ విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ గిరిజన క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా జాతరను దృష్టిలో పెట్టుకుని వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ టోర్నమెంట్ లోని విజేతలకు మొదటి బహుమతి కింద పదివేల రూపాయలు,రెండో బహుమతి కింద 5,000 రూపాయలు వంతున ఇవ్వాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్ ఈనెల 28వ తేదీ శనివారం ప్రారంభమవుతుందని, ఆయన తెలిపారు.ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ఆసక్తిగల వాలీబాల్ క్రీడా జట్లు తమ పేర్లను నమోదు చేయించుకుని క్రీడల్లో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని ఆయన కోరారు. జాతర సందర్భంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.వివరాల కోసం ఈఫోన్ నెంబర్లకు 9494995333 9014361828 6302941565 9492288118 సంప్రదించవచ్చని మొష్య. రాజ్ కుమార్ తెలిపారు.

# ఎమ్మెల్యే శంకర్ చొరవతో యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు




**ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:** గార మండలం, శ్రీకూర్మం మేజర్ పంచాయతీ పరిధిలోని మత్స్యలేశం గ్రామంలో బీచ్ రోడ్డు మరమ్మతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యాయి. రానున్న శ్రీకూర్మనాథుని డోలా యాత్ర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, గౌరవ శాసనసభ్యులు శ్రీ గొండు శంకర్ గారి ప్రత్యేక చొరవతో కేవలం రెండు రోజుల్లోనే ఈ గ్రావెల్ రోడ్డు పనులను పూర్తి చేయడం జరిగింది.వివరాల్లోకి వెళితే...మార్చి 3, 4, 5 తేదీలలో శ్రీకూర్మనాథుని డోలోత్సవాలు (డోలా యాత్ర) అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ పవిత్ర దినాల్లో వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు సముద్ర స్నానాలు ఆచరించేందుకు మత్స్యలేశం తీరానికి విచ్చేస్తారు. అయితే, బీచ్‌కు వెళ్లే మార్గం సరిగా లేకపోవడంతో భక్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్ గారు తక్షణమే స్పందించారు. భక్తులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో, స్వయంగా చొరవ తీసుకొని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు కేవలం రెండు రోజుల్లోనే అక్కడ నూతనంగా గ్రావెల్ రోడ్డును నిర్మించి, రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దారు.పండుగ రద్దీకి ముందే రోడ్డు సమస్యను పరిష్కరించడం పట్ల శ్రీకూర్మం మరియు మత్స్యలేశం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో స్పందించి, తమ కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్ గారికి స్థానికులు, భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.






# కృష్ణ చైతన్య పరామర్శ..



**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్** :నరసన్నపేట పట్టణం సాయినగర్ లో ఇటీవల స్వర్గస్తులైన మెండ సీత కుటుంబ సభ్యులను పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య గారు అలాగే ఎంపీపీ ఆరంగి మురళిధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి బంకుపల్లి శర్మ,మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు, మండల =× అధ్యక్షులు దుల్ల రమణ, సర్పంచ్ బురల్లి శంకర్ మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, సర్పంచ్ రావాడ మోహన్ అల్లు అసిరినాయుడు, వార్డు సభ్యులు ముద్దాడ అప్పలనాయుడు, పొట్నూరు పృధ్వీ , పంచిరెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి క్లస్టర్ శిక్షణ తరగతుల్లో ఆమదాలవలస నాయకులు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన టిడిపి శిక్షణ తరగతులు ఆమదాలవలస నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు శుక్రవారం పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కార్యదర్శి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, నారాయణపురం ఆనకట్ట చైర్మన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సనపల డిల్లేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వివరించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని శిక్షణలో ప్రధాన అంశంగా తెలియజేశారని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించవలసిన అంశాలపై వివరించినట్లు తెలియజేశారు.

# టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్



**ఆమదాలవలస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్** :ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 30 మంది వినతులను అందజేసినట్లు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత తెలిపారు. ఈ వినతులను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు పంపినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈ ప్రజా దర్బార్ ప్రతి వారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత, ప్రజా సమస్యలపై నేరుగా దరఖాస్తు రూపంలో వినతులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళిరావు, కొర్లకోట నీటి సంఘం-1అధ్యక్షుడు గురుగుబెల్లి అప్పలనాయుడు, టిడిపి నాయకులు నాగళ్ళ మురళి, క్రిస్టియన్ మైనారిటీ సంఘం నాయకుడు రాడ విజయకుమార్, దవళ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కళింగ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు సమావేశం



**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** రాష్ట్ర కళింగ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు మీటింగ్ అమరావతి గొల్లపూడిలోని బిసి భవన్ నందు చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, జే ఎం డి ఉమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కళింగ సమాజకవర్గమునకు సంబంధించి పలు అభివృద్ధి అంశాలు, విషయాలను చర్చించారు. శ్రీశైలంలో గల మల్లికార్జున దేవస్థానం నందు సత్రం కోసం భూమి కేటాయించమని అదేవిధంగా అమరావతి రాజధానిలో బీసీలకు సంబంధించి ప్రత్యేకంగా సామాజిక భవనాలు నిర్మానించి అందుకు స్థలం కేటాయించడంలో కాలింగ సామాజిక వర్గానికి కూడా అమరావతిలో స్థలం కే టాయించమని, ఆర్థికంగా బలపడడానికి ఆదరణ 3 లో ప్రాధాన్యత కల్పించాలని,మొదలగు విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళుటకు ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అట్టాడ రవిబాబ్జి బార్ల చిన్నబాబు, లోళ్ళా రాజేష్,తమ్మినేని చంద్రశేఖర్ ,మామిడి దుర్గారావు, పొన్నాడ వెంకటరమణ ,మొజ్జాడా నాగరాజు ,లంబాడీ సీతారామాంజనేయులు పాల్గొనడం జరిగింది.

# 93 రోజుల కొత్తమ్మ తల్లి ఆదాయం రూ.681751



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**స్థానికంగా కొలువైయున్న శ్రీ కొత్తమ్మ తల్లి 93 రోజుల ధర్మహుండి ఆదాయం లెక్కించగా 6,81751 రూపాయలు వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం మందస కార్యనిర్వాహణాధికారి ఎస్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో ధర్మకర్తలి మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, సభ్యులు బొమ్మాళి ప్రసాదరావు, పాత్రుని గోపి, దేవాది లక్ష్మణరావు, దేవాది నాగరాజు, అంబటి అప్పారావు, మంచాల వెంకటరావు, పోలీస్ సిబ్బంది, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు సమక్షంలో లెక్కింపును నిర్వహించారు.

# రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం



**ఆమదాలవలస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్**:రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఏర్పడిన పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును పర్యవేక్షిస్తుందని పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. వెలగపూడి లెజిస్లేచర్ సచివాలయంలోని శుక్రవారం పియుసి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల వార్షిక నివేదికలు, ఆర్థిక లావాదేవీలు, పరిపాలనా నిర్ణయాలు, సంస్థల సాధారణ కార్యకలాపాలపై విశ్లేషణాత్మక సమీక్ష జరిపారు. ముఖ్యంగా బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ పనితీరును కమిటీ సమగ్రంగా పరిశీలించింది. విద్యా రంగ అభివృద్ధి, గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలు, ఆర్థిక నిర్వహణ, ప్రభుత్వ నిధుల వినియోగం వంటి అంశాలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. సమావేశానికి సంబంధిత శాఖలైన ఉన్నత విద్యాశాఖ,గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శులు, ఉన్నతాధికారులు అవసరమైన రికార్డులు, వివరాలతో హాజరయ్యారు. ఆడిట్ విభాగానికి చెందిన అధికారులు కూడా సమావేశంలో పాల్గొని నివేదికలపై వివరణ ఇచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల పారదర్శకత, సమర్థవంతమైన నిర్వహణ, ప్రజా నిధుల వినియోగంపై బాధ్యతాయుత ధోరణి పాటించే దిశగా కమిటీ సమీక్షలు కీలకంగా నిలుస్తాయని కమిటీ పేర్కొంది. ఈ సమావేశంలో తీసుకునే సూచనలు, సిఫార్సులు సంబంధిత శాఖల భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శకంగా ఉంటాయని కమిటీ తెలియజేశారు.




## మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు



**సీతంపేట ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** మత్తు పదార్థాలు కు బానిసలు కావొద్దు నీ స్థానిక ఎస్ ఐ వై అమ్మన్న రావు హితవు పలికారు. శుక్రవారం ఐటీడీఏ జంక్షన్ వద్ద చైతన్య సదస్సు నిర్వహించారు. హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించ రాదని, మితిమీరి ప్రయాణికులను ఎక్కించ రాదని, లైసెన్సులు కలిగి ఉండాలని ఎస్ఐ అమ్మన్న రావు స్పష్టం చేసారు.

## తారు,సిమెంట్ రహదారులను త్వరితగతిన పూర్తి చేయాలి

**– డుమా ఏపిడి టి.త్రివిక్రమ రావు వెల్లడి**

**– అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి – ఏపీఓ మామిడి ఈశ్వరమ్మ, జెఈ డి తేజేశ్వరరావులు**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాల్సి ఉందని పార్వతిపురం మన్యం జిల్లా డుమా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ టి త్రివిక్రమరావు వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాతలయంలో శుక్రవారం ప్రస్తుతం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న తారు రోడ్డు పనులతో పాటు, సిమెంట్ రహదారులు, పక్కా కాలువల నిర్మాణాలకు సంబంధించి మండల ఉపాధి హామీ పథకం సాంకేతిక మరియు క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా నిర్దేశిం చిన సమయంలోగా అభివృద్ధి పనులు పూర్తికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు డుమా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి త్రివిక్ర మరావు దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఏపీడి త్రివిక్రమరావు మాట్లాడుతూ ప్రస్తుతం గరుగుబిల్లి మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు మంజూరు అయిన తారు రోడ్డు నిర్మాణం పనులతో పాటు సిమెంట్ రహదారులు పక్కా కాలువల నిర్మా ణాలను ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తయిన తదుపరి ఎప్పటికప్పుడు రికార్డింగ్ నమోదు ప్రక్రియను పూర్తి చేసి బిల్లులను అప్ లోడ్ చేయాల్సి ఉందని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మామిడి ఈశ్వరమ్మ, మండల ఉపాధి హామీ పథకం జెఈ డి తేజేశ్వరరావు,సాంకేతిక సహాయకులు కోట్నాన నిర్మల, ఎం ఉమామహేశ్వరి, మరిశర్ల హరికృష్ణ, క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనా రాయణ, అల్లు అశోక్ కుమార్, మర్రాపు శంకర్రావు, నగిరెడ్డి ఆదినా రాయణ, బూరి దాలినాయుడు, బలగ మల్లేశ్వరరావు, బొద్దాన శంకర్రావు,శివ్వాల సత్యనారా యణ,తెర్లి చిన్నమ్ములు, బొత్స లలిత, ఎస్.నాగమణి తదితరులు ఉన్నారు.

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

**– వైద్యాధికారి పి.ఉషారాణి**



**సీతానగరం, ఫిబ్రవరి 27 :** గ్రామీణ స్థాయిలో అందజేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి పి ఉషారాణి కోరారు. ఈ మేరకు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల లచ్చయ్యపేట గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆమె మాట్లాడుతూ షుగరు. బీపీ ఉన్నవారు రోజువారి వేసుకునే మందులు పట్ల అశ్రద్ధ వహించకూడదని డాక్టర్లు సూచన మేరకు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడాలని సూచించారు అనంతరం వైద్య పరీక్షలను, దీర్ఘ కాలిక రోగులకు తనిఖీలు నిర్వహించారు. అవసరమైన రోగులకు మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రవణమ్మ. ఏఎన్ఎం కమల కుమారి. ఎంఎల్హెచ్‌పిలు రమాదేవి. శ్రీదేవి. హెల్త్ అసిస్టెంట్ సత్య రావు ఆశా వర్కర్ జ్యోతి . గ్రామ పెద్దలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో ఘనంగా లక్ష్మీ గణపతి కళ్యాణ మహోత్సవం





**సీతంపేట. ఫిబ్రవరి 27మేజర్ న్యూస్ :** సీతంపేట లో వేంచేసియున్న లక్ష్మీ గణపతి 47వ కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, ప్రధాన స్తంభ ప్రతిష్ట,108 గరికలతో అభిషేకం పూజారి సాయి క్రిష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. 28 శనివారం శ్రీ సిద్ధి బుద్ధి సమేత లక్ష్మీ గణపతి స్వామివారి తిరువీధి మహోత్సవం జరుగుతుందని సాయి క్రిష్ణ శర్మ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తో పాటు ఎంపీపీ ఆదినారాయణ, సర్పంచ్ కళావతి, పంచాయితీ అభివృధి అధికారి బి.రామకృష్ణ, ఎంపిడిఓ బిబి మిశ్రా, జిసిసి మేనేజర్ డి.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఏపిటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పాత తాలూకా కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ప్రధాన డిమాండ్లైన సిపిఎస్ విధానం రద్దు చేయాలని పెండింగ్ నాలుగు డీఏ లు వెంటనే విడుదల చేయాలని ఐ ఆర్ ని ప్రకటించాలని ఉన్నత పాఠశాలలోని ప్రాథమిక తరగతులను విడదీసి ప్రాథమిక పాఠశాలను పునరుద్ధరించాలని అనేక యాప్ తగ్గించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్, పాలకొండ ఏపీటి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు వాసుదేవరావు,శ్రీరామ నాయుడు సీనియర్ నాయకులు అచ్యుతరావు వీరఘట్టం ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు జిల్లా కార్యదర్శిలు బి విఏ నాయుడు, జి సూర్యనారాయణ జిల్లా ఊపాధ్యక్షుల మరడాన సంపత్ కుమార్ పద్మజ రాష్ట్ర కౌన్సిలర్ బి వి రమణ, ఎన్ జి ఓ నాయకులు ఈశ్వరరావు రవి నరహరి బియ్ గౌరీశ్వరరావు రామ్ గోపాల్ శంకరరావు సతీష్ నాగరాజు సింహాచలం రామ్మోహన్ సూర్యారావు హెడ్మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు జామి రవి పరంకసం నాయుడు జయప్రదం నాగేశ్వరరావు సింహాచలం జయప్రదం నాగమణి కృష్ణారావు, వెంకట్ నాయుడు, కామరాజు, ఉషారాణి కృష్ణవేణి,చంద్రకళ సీపీఐ నాయకులు తుమ్మలసూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన సదస్సు...



**సీతానగరం ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మహిళా మరి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. కనకదుర్గ ఆధ్వర్యంలో గుడ్ టచ్-బ్యాడ్ టచ్" పై మండలంలో గల సీతానగరం జెడ్. పి. హెచ్ స్కూల్ . జోగింపేట కేజీబీవీ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మేరకు జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ విద్యార్థులతో మాట్లాడుతూ పిల్లలకు అసౌకర్యంగా, భయంగా అనిపించే స్పర్శ రహస్యంగా ఉంచమని చెప్పే స్పర్శ అనుమతి లేకుండా శరీరాన్ని తాకడం విద్యార్థులకు "నో" అని ధైర్యంగా చెప్పడం, ప్రమాదం అనిపించినప్పుడు వెంటనే తల్లిదండ్రులు, గురువులు లేదా విశ్వసనీయ పెద్దలకు చెప్పాలని సూచించారు. పిల్లల హక్కులు మరియు రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్-జి. తవిటినాయుడు, ఔట్రీచ్ వర్కర్ బి.ఆర్.హరి కృష్ణ, పోలీస్, వన్ స్టాప్ సెంటర్: కౌన్సిలర్ -పల్లవి, లీగల్ అడ్వైజర్ బి.కవిత, కేసు వర్కర్ -గౌరిశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యారాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జి.అగ్రహారం ఇనాం భూముల సమస్య పరిష్కరించాలని సీఎంకి వినతి



**చీపురుపల్లి ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతూ ఇనాం భూముల సమస్యలను పరిష్కరించాలని చీపురుపల్లి పంచాయతీ పరిధిలోని జి అగ్రహారం ఇనాం రైతులు కోరుతున్నారు. ఇనాం రైతులంతా జి అగ్రహారంలో గురువారం సమావేశమై ఈనెల 28న మండలంలోని రాయవలస పంచాయతీ పరిధి పైల పేటలో శనివారం పర్యటన చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతి పత్రాన్ని అందజేయుటకు సమాయత్తమయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వందల ఏళ్లుగా సుమారు 1190 ఎకరాల భూమిని 375 మంది రైతులు 5వేలకు పైగా కుటుంబ సభ్యులు ఆ భూములపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నమన్నారు. ప్రస్తుతం ఆ భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు, వన్ బి లు లేకపోవడంతో బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేయడం లేదని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయడం లేదంటూ రైతులు వాపోయారు. ఆడపిల్ల వివాహాలకు, అనారోగ్యంపాలైన సమయంలో కనీసం అమ్ముకోవడానికి కూడా తాము భూములను అమ్ముకోలేకపోతున్నామంటూ వాపోయారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కృషితో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు పదివేల రూపాయలు ఖాతాలో జమ చేయడం జరిగిందని వివరించారు. అగ్రహారంలో నెలకొన్న భూ సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టి సారించి ఇనాం భూములను 22ఏ నిషేధిత జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ రికార్డుల సవరణ సర్వే నెంబరు 372, 373, 374 సర్వే నెంబర్లు సవరణ చేసి ఇనామ్ దారుల పేరున ఉన్న భూములను వాస్తవ సాగుదారులు పేరున పట్టాలుగా మార్చాలని రైతులు కోరారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా గ్రామసభలు నిర్వహించి సాగు చేస్తున్న భూములను పట్టా భూములుగా మార్చి రైతులకు పూర్తిస్థాయి యాజమాన్యపు హక్కులు కల్పించాలని కోరారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, రౌతు నారాయణరావు, జనసేన పార్టీ నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, పతివాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేయుటకు నిర్ణయం చేశారు.

# కనుల పండువ దేవేరుల కళ్యాణాలు.. కళ్యాణాలను తిలకించిన భక్తజనం



**పూసపాటి రేగ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** చంపావతి నది తీరాన దేవేరుల కళ్యాణాలు ఒకే సారి నిర్వహించడం మండలంలోని కుమిలి ప్రసిద్ధ ప్రాచీన పుణ్యక్షేత్రంగా ద్వాదశ దేవాలయం గత కొన్నేళ్లగా ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ద్వాదశ దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి వారికి, శ్రీ అలివేలు మంగమ్మ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారికి, శ్రీ ఛాయాపద్మిని సమేత సూర్యనారాయణ స్వామి వారికి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి శ్రీ సీతారామ స్వామి వారికి, శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి వారికి ఒకే వేదికపై ఉత్సవ మూర్తులకు కళ్యాణాలను కనుల పండుగగా శాస్త్రోతంగా శుక్రవారం నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివార్ల సన్నిధిలో కలస పూజతో పాటు మండపారాధన, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వేద పండితులు కళ్యాణాలను నిర్వహించారు. లోక్ శాంతి నిమిత్తం ప్రత్యేక హోమాలు, స్వామివారికి పల్లకి సేవలతో పాటు ఉత్సవమూర్తులను ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. విచ్చేసిన భక్తజనానికి ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. స్వామివారి ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగుల మధ్య కళ్యాణాలను నిర్వహించడంతో భక్తజనం పులకించిపోయారు. ఈ కార్యక్రమంల సహాయ కమిషనర్ శిరీష పర్యవేక్షణలో కార్యనిర్వాహణాధికారి వెంకటరమణ సమక్షంలో నిర్వహించారు.

# కొత్తవలస మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల



**కొత్తవలస: ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు అధ్యక్షతన మూడు నెలలకు ఒకసారి జరిగే మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అభివృద్ధి, రైతుల సంక్షేమంపై కమిటీ డైరెక్టర్లతో కలిసి ఆమె సుదీర్ఘంగా చర్చించారు. మార్కెట్ కమిటీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు పాలకమండలి సభ్యులు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా కొన్ని కీలక తీర్మానాలను ఆమోదించారు. మార్కెట్ కమిటీ కార్యాలయానికి శాశ్వత స్థలం కేటాయించాలని కోరుతూ తీర్మానం చేశారు. అలాగే, కొత్తవలస రైతుబజార్ ఏర్పాటు కి చర్చించడంతో పాటు, పశువుల ఆరోగ్యం కోసం మార్కెట్ కమిటీ ద్వారా రెండు విడతల్లో 50 వేల రూపాయల విలువైన మందులను పంపిణీ చేసి వైద్యం అందించాలని నిర్ణయించారు. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తూర్పుటి ఆదిబాబు, కమిటీ డైరెక్టర్లు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళ పాలెం గురుదేవ చారిటబుల్ ట్రస్టులో సైన్స్ ఎగ్జిబిషన్






**కొత్తవలస ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** సైన్స్ డే ని పురస్కరించుకొని మంగళ పాలెం శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ట్రస్ట్ వద్ద శుక్రవారం సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ జీవిఎన్ రాజు (చాన్సులర్,సెంచూరియన్ యూనివర్సిటీ) మరియు ప్రొఫెసర్ రామకృష్ణ రావు గారు (ఫార్మర్ విసి, కృష్ణ యూనివర్సిటీ )డాక్టర్ ఎస్ విజయ చందర్ (మెజిస్ట్రేట్, కొత్తవలస),శ్రీ కె కృష్ణంరాజు (డైరెక్టర్, పాస్ట్ ప్రెసిడెంట్, క్షత్రియ సంక్షేమ సమితి,విశాఖపట్నం), డి.కృష్ణంరాజు (మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, ప్రెసిడెంట్ ఆఫ్ జాయింట్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్),జి శ్రీదేవి (వీవశీ, కొత్తవలస )విచ్చేసారు.ఈ కార్యక్రమం కు విశాఖ విజయనగరం జిల్లాల నుంచి సుమారు 36 స్కూల్స్ కు విద్యార్థుల విద్యార్థులు పాల్గొనగా. విద్యార్థులు తమ మేధాశక్తిని ఉపయోగించి పలు డెమోలను తయారు చేశారు.ఈ సైన్స్ ఎగ్జిబిషన్ పలోర్ని అలారంపు చేసాయి ఈ ఎగ్జిబిషన్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలు ప్రైజ్ మనీ అతిథులు చేతుల మీదుగా ఆయా పాఠశాల విద్యార్థులకు అధ్యాపకులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ఎంతోమంది దివ్యాంగుల పాలిట వరమని. గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ చేసిన సేవలు మరువలేను అని పలువురు అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ మరియు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### కొత్త పింఛన్లు కోసం ఎదురుచూపు...

# పాత పింఛన్ల పంపిణీకి సీఎం : మాజీ ఎంపీ



**చీపురుపల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళైన ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయ లేదని, పాత పింఛన్ల పంపిణీకి సీఎం పర్యటనలు చేస్తున్నారంటూ మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఎద్దేవా చేశారు. తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇంటింటికి వెళ్లి వాలంటీర్లు పంచే పెన్షన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పాత పెన్షన్ పంచడం హాస్యస్పదంగా ఉందని చంద్రశేఖర్ అన్నారు. కూటమి పాలనలో ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలవ్వడంతో ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదన్నారు. ఈ రెండేళ్ల కాలంలో ఎంతమంది మరణించారో, ఎంతమంది కొత్త పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారో కూటమి పాలకులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలకు 50 ఏళ్లు దాటిన తర్వాత పెన్షన్లు అందజేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. అలాగే చీపురుపల్లికి ఆర్ ఇ సి ఎస్ ను పునః ప్రారంభించి ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందజేస్తామని ఇచ్చిన హామీని మరిచారన్నారు. తోటపల్లి కాలువ, వంద పడకల ఆసుపత్రి, నియోజకవర్గ పరిధిలో మూతపడ్డ ఫెర్రోల్లైస్‌లను తెరిపించి ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను అరికడత మని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. మళ్లీ చీపురుపల్లిలో పర్యటించి ప్రజల ను మోసం చేయడానికి ఎటువంటి హామీలు ఇస్తారో వేచి చూడాలన్నారు.

# సీఎం పర్యటనతో సుందరంగా పైలపేట


సీఎం చంద్రబాబు నాయుడు సందర్శించే పైలపేట గ్రామం

**చీపురుపల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైలపేట గ్రామాన్ని సందర్శించనున్న నేపథ్యంలో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రావివలస నుంచి పైలపేట వరకు రహదారికి ఇరువైపులా పారిశుధ్య పనులు అధికారులు చేపట్టారు. వ్యర్ధాలను తొలగించారు. సీఎం వాహనశ్రేణి చీపురుపల్లి ప్రాంతీయా సుపత్రికి వెళ్లే మార్గంలో తోటపల్లి కుడి ప్రధాన కాలువ ఉండడంతో అందులో పూడుకుపోయిన వ్యర్ధాలను, కలుపు మొక్కలను అధికారులు తొలగించే పనులు చేయించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా గత నెల రోజుల క్రితం ఈ రహదారి పనులకు ఎమ్మెల్యే కళా శంకుస్థాపన చేశారు. దీంతో అధికారులు ఈ రహదారిలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేశారు.

# గాంధీ వేషంలో బాలుడు యాచన.. మెడలో వేలాడుతున్న ఫోన్ పే చార్ట్



**తెర్లాం ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** బాబూ..ధర్మం.. అయ్యా.. ధర్మం.. అంటూ ఓ బాలుడు..గాంధీ వేషం వేసి.. యాచన చేసుకోవడం.. అందునా.. మెడలో ఫోన్ పే చార్ట్ వేసుకోవడం.. ఆశ్చర్యం మే కదూ.. ఈ వింత ఎక్కడో.. కాదు.. వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా రాజాం శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహో త్సవంలో కనిపించిన తీరు ఇది.. యాచన చేసుకునేవారు..ఇలా మహాత్మా గాంధీ రూపాన్ని అపవిత్రం చేయడం.ఎంతవరకు సబబని..పలువురు ద్వేషించి న సంఘటన కూడా లేకపోలేదు..చివరకు మనకు స్వేచ్ఛా స్వాతం త్ర్యాన్ని తెచ్చిన ఆ మహనీయుని వేషం చూసిన కొంతమంది.. కట్టువుగా మాట్లాడినా ఆ కుర్రాడు వెనుక నున్న వారి తలిదండ్రులు..పొట్టకూడు కోసం ఇలాచేయాల్సిన దుస్థితి మాది..అని దీనంగా. మొర పెట్టుకున్నారు..ఇక కొసమెరుపు ఏమిటంటే..చాలా మంది..ఆ కుర్రాడి మాట తీరు చూసి ఒక్కొక్కరూ.. తమకు కలిగినంత ఫోన్ పే చేయడం విశేషం.

## కృత్రిమ మేధాతో పరిశోధన పత్రాలను రాయడంపై అవగాహన



నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ : కృత్రిమ మేధా, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించి పరి శోధనా పత్రాలను రాయడం ఎలా అనే అంశంపై ఆస్ట్రేలియాకు చెందిన న్యూ క్యాజిల్ విశ్వ విద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఆసాది శ్రీనివాసులు వివరించారు. శుక్రవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వర్క్ షాప్ ఆన్ రైటింగ్ హై ఇంపాక్ట్ ఎస్.సి.ఐ అండ్ స్కోపస్ రీసెర్చ్ పేపర్స్ యూజింగ్ ఏఐ అండ్ ఐ.సి.టి టూల్స్ అనే అంశంపై రెండు రోజుల కార్యశాలను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత పరికరాలను ఉపయోగించి వివిధ అంశాలపై పరిశోధనలను విస్తృతం చేయాలన్నారు. అధ్యాపకులకు పరిశోధన పత్రాలు కూడా ఒక కీలకమైన అంశంగా పేర్కొన్నారు. అనంతరం ప్రొఫెసర్ శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశోధనా పత్రాలకు టైటిల్ ఎలా ఎంపిక చేయాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విశ్లేషణ చేయడం ఎలా? తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, వివిధ కళాశాలలకు చెందిన పరిశోధకులు వివిధ అంశాలపై ఏఐ సాయంతో పలు పరిశోధన పత్రాలను తయారు చేశారు.

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన

**– ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి**



**బొబ్బిలి, ఫిబ్రవరి 27: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని వివిధ ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని దేవా దాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగా రావు (బేబినాయన) విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అమరా వతిలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఎమ్మెల్యే బేబినాయన మర్యాద పూర్వకంగా కలిసి, బొబ్బిలి నియోజకవర్గంలో గల ఆలయాల అభివృద్ధికి సహక రించాలని కోరారు. అలానే, వారికి బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి, తప్పకుండా బొబ్బిలి రావాలని ఆహ్వానించారు. అనంతరం మంత్రి ఆనం సానుకూలంగా స్పందించి బొబ్బిలి నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## బొబ్బిలిలో భూదందాలు , యువత అరాచకాలపై ఎమ్మెల్యే బేబినాయన సమాధానం చెప్పాలి: మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి నియోజకవర్గంలో జరుగుతున్న భూదందాలు గ్రామ కంటాలను అక్రమ రిజిస్ట్రేషన్ లతో బడా బాబులకు కొమ్ముకాస్తున్నారని నాయకుల అండదండలతోనే ఇవన్నీ జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ఆరోపించారు. వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి లో ఇటీవల పలు ఆరోపణలు నియోజకవర్గం ప్రజల నుంచి వినిపిస్తున్న విషయం తెలిసిందే. అలాగే యువత మత్తు పానీయాలకు బానిలు అయ్యి గ్రామాల్లో ఉన్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని జరుగుతున్న విషయాలన్నీ కూడా స్థానిక శాసనసభ్యులు వారికి తెలియదా ఆయన అండదండలతోనే జరుగుతున్నాయని ప్రజానీకమంతా అనుకుంటున్నారు. దీనిపైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎమ్మెల్యే బేబినాయన పై ఉందని అన్నారు.

# సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు : కిమిడి



**చీపురుపల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి నియోజకవర్గం సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లనున్నట్టు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. శనివారం సీఎం చంద్రబాబు నాయుడు చీపురుపల్లి మండలం రావివలస గ్రామ పంచాయతీలో పైలపేట గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేసే కార్యక్రమానికి రానున్నారు. ఈ నేపథ్యంలో కిమిడి కళా వెంకటరావు, ఉత్తరాంధ్ర టీడీపీ జోనల్ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి, టీడీపీ విజయనగరం జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, టీడీపీ నియోజకవర్గ నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులరాజు తో కలిసి విలేకరులతో మాట్లాడారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇచ్ఛాపురం, ఎచ్చెర్ల, భీమిలి, చీపురుపల్లి నియోజకవర్గాలు తెలుగుదేశం పార్టీకి కంచు కోటన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం ఏర్పడ్డాక 10 సార్లు ఎన్నికలు జరిగితే 7 సార్లు తెలుగుదేశం పార్టీ గెలుపొందిన విషయం గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో చీపురుపల్లి నియోజకవర్గ రైతులకు సాగు నీరందించే తోటపల్లి కాలువలో పూడికలు తొలగింపు జరగలేదని, దీనికి రూ. 21 కోట్లు నిధులు మంజూరు చేయాలంటూ సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఇంకా చీపురుపల్లి ఆర్‌ఈసిఎస్ పునరుద్ధరణ, చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి అవసరమైన సదుపాయాలు, గరివిడి వెటర్నరీ ఆసుపత్రికి గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 85 కోట్లలో కేవలం రూ. 10 కోట్లు ఖర్చు పెట్టి మిగిలిన నిధులు మళ్లింపు చేయడంతో అసంపూర్తిగా ఉన్న విశ్వవిద్యాలయానికి అవసరమైన భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరు వంటి అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. గరివిడి వెటర్నరీ పూర్తికాకపోవడానికి నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి కారకుడని కళా అన్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా అధికారులు, నాయకులు :** టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఉత్తరాంధ్ర జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, విజయనగరం జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించారు. ముందుగా నాయకులు శనివారం మధ్యాహ్నం సీఎం నిర్వహించే నియోజకవర్గ కార్యకర్తల ప్రాంగణ పనులను ఆరా తీశారు. తరువాత ముఖ్యమంత్రి పాల్గొనే గ్రామ ప్రజావేదిక జరుగుతున్న పనులపై పలు సూచనలు చేసారు. వాహన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు.


## సైన్స్ ప్రచారంతోనే సమాజం అభివృద్ధి : జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ్ ప్రభాత్



**బొబ్బిలి, ఫిబ్రవరి 27: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పెన్షనర్ల భవనంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పి.సత్యంనాయుడు అధ్యక్షతన శుక్రవారం జెవివి బొబ్బిలి ప్రాంతం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం.వి.ఎన్ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి రమణ్ ప్రభాత్ లు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో సైన్స్ ప్రచారం, అవగాహన, శాస్త్రీయ అంశాలకు చాలా ప్రాధాన్యత ఉందని అన్నారు. సూడో సైన్స్ సైతం విద్యార్థులను, ప్రజలను తప్పుతోవ పట్టిస్తుందని అన్నారు. మూఢనమ్మకాలు నిషేధిస్తూ చట్టం చేయాలని సూచించారు. పి.సత్యంనాయుడు మాట్లాడుతూ ఆలిండియా పీపుల్స్ సైన్స్ నెట్ వర్క్ లో భాగంగా జెవివి సైన్స్ ఆర్గనైజేషన్ గా ఫిబ్రవరి 28 వతేదీ న ఆవిర్భవించిన సందర్భంగా జెవివి పతాకాన్ని ఈనెల 28 వతేదీన ఆవిష్కరిస్తామని, అలాగే సైన్స్ దినోత్సవాలను నిర్వహిస్తామని తెలియచేసారు. ఈకార్యక్రమాలను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి, ఆనెం శ్రీనివాస్,శంబంగి శ్రీనివాస్, కృష్ణ దాసు, స్వామి నాయుడు, రామకృష్ణ, శ్రీరామ మూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన

**– ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ – చీపురుపల్లి సి.హెచ్.సిలో హెచ్.పి.వి వాక్సిన్ కార్యక్రమంలో హాజరుకానున్న సి.ఎం**



**విజయనగరం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం చీపురుపల్లి మండలం రావివలస, పైలపేట గ్రామంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా క్షేత్ర స్థాయి లో జిల్లా యంత్రాంగం చేస్తోంది. సీఎం తన పర్యటనలో భాగంగా ఉదయం 11.10 గంటలకు రావివలస గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి చీపురుపల్లి సి.హెచ్.సికు చేరుకొని హెచ్.పి.వి వాక్సిన్ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రజావేదిక వద్దకు 12 గంటలకు చేరుకొని, 1 గంట వరకు ప్రధాని మోడీ హెచ్.పి.వి వాక్సిన్ ప్రారంభోత్సవం పై నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరవుతారు. ఆ తర్వాత ప్రజావేదిక సమావేశంలో పాల్గొంటారు. ఆ అనంతరం పైలపేట శివారు గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్లను అందజేస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. మధ్యాహ్నం 3.15 గంటల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సాయంత్రం 4.50 గంటలకు రావివలస హెలిపాడ్ నుండి గన్నవరం కు తిరుగు ప్రయాణమవుతారు.

**జిల్లాలో రూ. 114.83 కోట్ల పింఛన్ల పంపిణీ :** జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఫిబ్రవరి 28న మొత్తం 2,69,748 మందికి సుమారు రూ. 114.83 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రావివలస గ్రామ సచివాలయ పరిధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా చీపురుపల్లి నియోజకవర్గంలోని మొత్తం 36,903 మందికి రూ. 15.80 కోట్లు, అలాగే చీపురుపల్లి మండలంలోని 8,431 మందికి రూ. 3.56 కోట్లు పంపిణీ చేయనున్నారు. కేవలం రావివలస స్వర్ణ గ్రామం పరిధిలోనే 387 మందికి రూ. 16 లక్షలను అందజేస్తారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 62,76,322 మందికి రూ. 2,725.79 కోట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూపంలో పంపిణీ జరుగుతుంది.

## ఓం శాంతి నూతన భవన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి పట్టణంలో టీచర్స్ కాలనీ లో నూతనంగా నిర్మించిన ఓంశాంతి భవన ప్రారంభ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు.ఆయనతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ విజయనగరం జిల్లా వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీ శంబంగి వేణుగోపాల్ నాయుడు బొబ్బిలి మండలం ఎంపీపీ శంబంగి లక్ష్మీ విజయనగరం జిల్లా ప్రచార కార్యదర్శి బొద్దల సత్యనారాయణ, సతీమణి జగన్నాధపురం సర్పంచ్ బొద్దల పద్మావతి అడ్వకేట్ రూంకనా ప్రసాదు పాల్గొన్నారు.

## మహిళా ప్రావీణ్యం అంగన్వాడీలకు ఆదర్శం

### భోగాపురం అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షులుగా ప్రవీణ



**భోగాపురం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** భోగాపురం ఐసిడిఎస్ పరిధిలో ఉన్న భోగాపురం, పూసపాటి రేగ, డెంకాడ మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులుగా గుడ్ల ప్రవీణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముందు గా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు ఇచ్చినప్పటికీ యూనియన్ బాధ్యత లను సమయస్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లడంతో పాటు, నాయకత్వ బాధ్యతలు ఉన్న ప్రవీణ అధ్యక్ష పదవికి అర్హురాలని తోటి యూనియన్ సిబ్బంది తెలియజేశారు. ఈమె భోగాపురం మండలం గూడెపువలస అంగన్వాడి కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ లావణ్య తో పాటు సూపర్వైజర్లు తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా సుంకరి లక్ష్మిని ఎన్నుకున్నారు. ఈమె పూసపాటిరేగ మండలం అల్లాడిపాలెం అంగన్వాడి కార్యకర్తగా పనిచేస్తున్నారు.

## ఘనంగా తలారి అచ్చియమ్మ పేరంటాలు తీర్థం

**లక్కవరపు కోట ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎల్.కోట తలారి గ్రామంలో గల గ్రామ దేవత అచ్చి యమ్మ పేరంటాలు తీర్థ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ వారికి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. వివిధ సంస్కృతి కార్యక్రమాలు ఎడ్ల బండి గుర్రాల పరుగు పందెం పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది మూడు రోజులు జరిగే ఈ పండగ తొలి రోజు గురువారం అమ్మవారి ఘటాల ఊరేగింపు తో ప్రారంభం అయ్యింది ఈ తీర్థము పిఏసిఎస్ చైర్మన్ మారొతి రామారావు సర్పంచ్ గుమ్మడి జ్యోతి రత్నం ప్రసాద్ దంపతులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించడం జరుగుతుంది.

## ద్విచక్ర వాహనాన్ని వ్యాన్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సాయినగర్ కోలని వద్ద జాతీయ రహదారి పై శుక్రవారం ద్విచక్ర వాహనాన్ని వ్యాన్ ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయలైన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం రామభద్రపురం చౌక్కాపు వీధి కి చెందిన చౌక్కాపు రామారావు పని నిమిత్తం తన ద్విచక్ర వాహనం పై బుసాయవలస వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీ కొట్టింది. దాంతో రామారావు కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రధమ చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు బాడంగి సిహెచ్‌సికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మార్చి 4న అటవీ ఉత్పత్తులకు టెండర్లు

**సీతంపేట ఫిబ్రవరి 27మేజర్ న్యూస్ :** అటవీ ఉత్పత్తు లకు మార్చి 4న ఐటీడీఏ సమావేశమందిరంలో అడ్వాన్స్ టెండర్లు నిర్వహిస్తున్నట్టు జిసిసి మేనేజర్ దాసరి క్రిష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ పిఓ ఆదేశాలు మేరకు టెండర్లు నిర్వహిస్తున్నట్టు మేనేజర్ తెలిపారు. ఐదు వేలు కొండ చీపుర్లు, వంద క్వింటాలు వంతున కుంకుడుకాయలు, పసుపు కొమ్ములు, 50క్వింటాలు నల్లజీడి పిల్లలకు టెండర్లు నిర్వహిస్తామన్నారు. ప్రతి 15 రోజులకు ఒక సారి టెండర్లు జరుగుతాయని,ఆసక్తిగల వ్యాపారులు టెండర్లో పాల్గొనాలని మేనేజర్ క్రిష్ణ తెలిపారు.

# వైభవంగా శ్రీవారి పూరాభిషేకం





**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఆవరణలో పాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉదయం దేశం నలుమూలల నుండి తెప్పించిన 108 నదీజలాలతో 108 పండ్లరసాలతో 108 అన్నమయ్య సంకీర్తనలతో శ్రీ వెంకటేశ్వర స్వామికి అష్టోత్తర శత కలశాభిషేకం (పూరాభిషేకం) నిర్వహించారు. ఆధ్యాత్మిక మిత్ర మండలి అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్ (బొడ్డు పండు) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మూడుకోవెళ్ళు నుండి వేదమంత్రాల సాక్షిగా మంగళవాయిద్యాలతో గోవింద నామాలు స్మరిస్తూ 108 మంది దంపతులు నదీజలాలు, పండ్ల రసాలు కలిగిన కలశలు చేత బూని భారీ ఊరేగింపు నిర్వహించారు. 108 గోవింద నామాలుతో కూడిన ప్ల కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా బొడ్డు పండు మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం స్వామి వారికి 108 నదీ జలాలతో అభిషేకం జరిగిందని, మరల ఇన్ని సంవత్సరంలకు ఇక్కడ జరగడం విశేషమని అన్నారు. లోకకళ్యాణార్థం ఇటువంటి ఆత్యాద్మిక కార్యక్రమంలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా సహకరించిన మిత్ర బృందం నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తుల సకల రోగాల నివృత్తి, దుర్భిక్షం, అనావృష్టి తొలగి లోకశాంతి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మిత్ర మండలి సభ్యులు గుదూరు సురేష్, నారాయణం లక్ష్మణరావు, కట్టమూరి శంకర్రావు,కంచర్ల కుమార్, జగదీశ్, చినబాబు, గున్నరాజు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తలారి అచ్చియమ్మ పేరంటాలు తీర్థం

**లక్క వరపు కోట ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) :** మండలము లోని ఎల్ కోట తలారి గ్రామం లో గల గ్రామ దేవత అచ్చి యమ్మ పేరంటాలు తీర్ధ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అమ్మ వారికి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధ లతో నిర్వహించడం జరిగింది వివిధ సంస్కృతి కార్యక్రమాలు ఎడ్ల బండి గుర్రాల పరుగు పందెం పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది మూడు రోజులు జరిగే ఈ పండగ తొలి రోజు గురువారం అమ్మ వారి ఘటాల ఊరేగింపు తో ప్రారంభం అయ్యింది ఈ తీర్ధము పి ఏ సి ఎస్ చైర్మన్ మారొతి రామారావు సర్పంచ్ గుమ్మడి జ్యోతి రత్నం ప్రసాద్ దంపతులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించడం జరుగుతుంది.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### మద్యం సేవించి పట్టుబడితే రూ.10 వేలు జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తున్న న్యాయ స్థానాలు

**పాలకొండ, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడితే.. నేరాన్ని న్యాయ స్థానాలు తీవ్రంగా పరిగణించి, పాలకొండ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శుక్రవారం నాడు 09 మంది వాహనదారులుకు, ఒకరికి 10వేలు మిగిలిన 08 మంది ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున జరిమానా విధించినారు. పాలకొండ పట్టణ పోలీసులకు మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 09మందిని జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, పాలకొండ వారి వద్ద హాజరుపర్చగా, జె.ఎఫ్.సి.ఎం. మెజిస్ట్రేట్ జు.హరిప్రియ , ఒకరికి 10వేలు మిగిలిన 08 మంది ఒక్కొక్కరికి రూ.2500 జరిమానా చొప్పున మొత్తం రూ. 30వేలు జరిమానగా విధించారని పాలకొండ ఎస్సై వెంకన్నగారు తెలిపారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీరోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నామన్నారు. అదేవిధంగా పాలకొండ లే-అవుట్లు, గ్రామశివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించి న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించి పట్టుబడ్డ 09 మంది కి, జె.ఎఫ్.సి.ఎం. మెజిస్ట్రేట్ జు.హరిప్రియ ఒక్కొక్కరికి రూ.300 జరిమానా చొప్పున మొత్తంగా 2,700రూ. జరిమానా విధించారని పట్టణ ఎస్సై వెంకన్న తెలియజేసారు.

## విబిజి రామ్ జి చట్టం వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

– ఆవిష్కరించిన ఏపీడి త్రివిక్రమరావు,ఏపీఓ ఈశ్వరమ్మ,తేజేశ్వరరావు – విబిజీ రాంజీ మార్గదర్శకాలపై ఇప్పటికే గ్రామ సభలు : ఏపీడి త్రివిక్రమరావు




**గరుగుబిల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో విబిజి రాంజీ చట్టం 2025పై మరింత అవగాహన కల్పించాల్సి ఉందని పార్వతీపురం మన్యం జిల్లా డుమా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ టి త్రివిక్రమరావు అన్నారు.మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం మండల ఉపాధి హామీ పథకం ఎపిఓ మామిడి ఈశ్వరమ్మ, ఉపాధి హామీ పథకం జేఈ డి తేజేశ్వరరావు, సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకుల తో కలిసి విబిజి రాంజీ చట్టం 2025 కు సంబంధించిన వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో డుమా ఏపీడి టి.త్రివిక్రమరావు మాట్లా డుతూ విబిజీ రాంజీ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామసభలను ఉపాధి హామీ పథకం సిబ్బంది నిర్వహించడం జరిగిందన్నారు.

కొత్త చట్టంలోని ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 125 రోజులు పెంపుదల, వేతన చెల్లింపులకు సంబంధించి పారదర్శకత గ్రామస్థాయి ప్రణాళికలు తదితర అంశాలపై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మామిడి ఈశ్వరమ్మ, జేఈడి తేజేశ్వరరావు, సాంకేతిక సహాయకులు కొట్నాన నిర్మల, ఎం.ఉమామహేశ్వరి, మరిశర్ల హరికృష్ణ హరికృష్ణ, క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ,మర్రాపు శంకర్రావు అల్లు అశోక్ కుమార్, నగిరెడ్డి ఆదినారాయణ, గాడి వెంకటనాయుడు, భూరి దాలి నాయుడు,బలగ మల్లేశ్వరరావు, సివ్వాల సత్యనారాయణ, బొద్దాన శంకర్రావు, తెర్లి చిన్నమ్మలు, బొత్స లక్ష్మి, ఎస్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం..

## - పథకం అమలు చేసేందుకు ముహూర్తం ఫిక్స్




**హుకుంపేట, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన సంగతి తెలిసిందే. అలాగే దివ్యంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం కూడా తెలిపారు. అయితే వచ్చే నెల నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం భావిస్తుంది. అయితే ఉగాదికి ప్రారంభిస్తారా, ఇంకా ఏదైనా డేట్ ఫిక్స్ చేస్తారా అనేది పూర్తిస్తాయిలో క్లారిటీ రావాల్సి ఉంది. త్వరలోనే ఈ అంశంపై క్లారిటీ వస్తుంది అంటున్నారు. దివ్యాంగులకు పథకం అమలు చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు దివ్యాంగులు ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పిస్తున్నారు. తాజాగా ఉచితంగా బస్సుల్లో ప్రయాణించేందుకు అవకాశం కల్పించడంతో ఆర్థిక భారం తగ్గుతుందని చెబుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. అయితే స్త్రీ శక్తి పథకాన్ని వర్తిస్తున్న ఐదు రకాల బస్సుల్లోనే దివ్యాంగులకు వర్తిస్తుంది. ఈ ఐదు బస్సుల్లో పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ, ఆర్డనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్లు, ఎక్స్ ప్రెస్లు ఉన్నాయి. కేవలం ఈ బస్సుల్లో మాత్రమే ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. 40సాతానికి పైగా వైకల్యం ఉన్నవారికి మాత్రమే ఈ ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుంది. అయితే దివ్యాంగులు ఉచిత బస్సు ప్రయాణం కోసం సదరం ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. ఈ ఐదు బస్సు సర్వీసుల్లో దివ్యాంగులకు యదావిధిగా 50శాతం రాయితీ కొనసాగుతుంది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేయగా.. కేబినెట్ లో చర్చించి ఆమోదం తెలిపారు. త్వరలోనే ఉత్తర్వులు జారీ చేసి ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ నిర్ణయంతో దివ్యాంగులకు ఊరట దక్కింది. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఇంద్రాధనస్సు పేరుతో అందించనున్నట్లు ఇటీవల ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రకటించారు.

# ఉపాధ్యాయుడి అధికారం కూల్చిన రోజే

## - ఈ సమాజం తన భవిష్యత్తును తానే చంపుకుంది



**హుకుంపేట, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఒకప్పుడు ఉపాధ్యాయుడు దండిస్తే తల్లిదండ్రులు తల వంచేవారు.ఇప్పుడు ఉపాధ్యాయుడు దండిస్తే కొంతమంది (అందరూ కాదండీ) తల్లిదండ్రులు నోరేసుకుని పడిపోతున్నారు. అది కూడా పిల్లల ముందు ఉపాధ్యాయుడిని నీచంగా మాట్లాడే స్థాయికి దిగజారిపోయారు. ఇక్కడే మొదలైంది అసలు పతనం. ఇదే సమాజానికి మరణసూచన.తప్పు చేసిన పిల్లాడిని కాదు తప్పు ఎత్తి చూపిన ఉపాధ్యాయుడినే నిందించడం ఎప్పుడైతే మొదలైందో అప్పుడే విద్యార్థి లోకపు నాశనం ప్రారంభమైంది పిల్లాడు తప్పు చేస్తే దాన్ని సరిదిద్దాల్సిన ఉపాధ్యాయుడిని "నీకు అధికారం ఎవరిచ్చారు?" అని ప్రశ్నిస్తే ఆ పిల్లాడు ఏం నేర్చుకుంటాడు "తప్పు చేసినా నన్ను కాపాడే వాళ్లు ఉన్నారు" "నియమాలు నాకు వర్తించవు" "పెద్దల్ని ఎదిరించొచ్చు" ఇవే పాఠాలు నేర్చుకుంటున్నాడు. ఈ తరపు విద్యార్థి..పాతికేళ్లకు రావాల్సిన చెడు అలవాట్లు పదేళ్లకే వచ్చేస్తున్నాయి. కారణం : క్రమశిక్షణ లేని పెంపకం అది స్వేచ్ఛ కాదు విషం. శిక్షించే అధికారం లేని ఉపాధ్యాయుడు సరైన విద్యని కూడా ఇవ్వలేడు మహా అయితే పాఠాలు చదివించగలడు. దానితో మార్కులైతే వస్తాయేమో కానీ సరైన మార్గంలో మాత్రం పెరగడు.. దాంతో పదేళ్లకే దురహంకారం పదిహేనేళ్లకే నియంత్రణ లేని ప్రవర్తన ఇరవైఏళ్లకే జీవితాన్ని తట్టుకోలేని అసహనం వస్తాయి. మరింత భయంకరమైన నిజం ఏంటంటే వందేళ్లకు రావాల్సిన చావులు ఇరవై ఏళ్లకే వస్తున్నాయి. ఇది విధి కాదు. ఇది ప్రమాదం కాదు. ఇది పెంపకంలో చేసిన ఘోరమైన తప్పు. ఉపాధ్యాయుడికి అధికారం పోయిన రోజు నుంచే సమాజం నిర్లక్ష్యానికి గురవుతుంది. ఉపాధ్యాయుడు భయపడితేవిద్యార్థి భయపడడు. ఉపాధ్యాయుడి మాటకు విలువ లేకపోతేనియమాలకు విలువ ఉండదు. నియమాలు లేని సమాజంలో స్వేచ్ఛ కాదు, అరాచకం పేట్రేగిపోతోంది.అక్కడ బాధ్యతాయుతమైన పౌరులు పుట్టరు.కేవలం తమ ఇష్టమే చట్టమని భావించే వ్యక్తులు తయారవుతారు.అసలు దీనికి బాధ్యత ఎవరిది పిల్లలదా కాదు.ఉపాధ్యాయులదా కానే కాదు.పూర్తిగా తల్లిదండ్రులదే. పిల్లలని ప్రేమించడం అంటే ప్రతి తప్పునూ సమర్థించడం కాదు.పిల్లలని ప్రేమించడం అంటే తప్పు చేసినప్పుడు తప్పు అని దండించడమే.ఉపాధ్యాయుడిని అవమానిస్తే మీ పిల్లల భవిష్యత్తును మీ చేత్తో మీరే నాశనం చేసుకునట్టే.చివరగా తల్లితండ్రులారా ఒకటి గుర్తుపెట్టుకోండి ఉపాధ్యాయుడు శత్రువు కాదు.వారు శిక్షిస్తే అది మీ పిల్లల పట్ల ద్వేషం కాదు స్వార్థం లేని బాధ్యత అది ఈ రోజు మీరు పిల్లల తప్పుని సమర్థిస్తే రేపు అదే తప్పు సమాజం శిక్షగా తిరిగి ఇస్తుంది. అప్పుడు మీరు ఏడ్చినా ఎవరూ సమర్థించరు. ఉపాధ్యాయుడికి అధికారం ఇవ్వండి.అదే సమాజానికి శ్రీరామరక్ష అని, అదే పిల్లల పాలిట జగద్రక్ష అని తెలుసుకోండి.

# మెడీ కవర్ లో విజయవంతంగా ముందస్తు శిశువు ప్రసవం

**ఆరిలోవ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మెడికవర్ హాస్పిటల్స్ విమెన్ చైల్డ్ ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యులు అరుదైన అత్యంత క్లిష్టమైన ముందస్తు ప్రసవ శిశువుకు ప్రసవం చేశారు. జన్యుపరమైన పూర్తి హార్ట్ బ్లాక్ కేసును విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోనాటాలజిస్టు డా.సాయి సునీల్ కిషోర్ మాట్లాడుతూ..29 వారాల గర్భధారణలో పుట్టిన ముందస్తు శిశువుకు సంపూర్ణ జన్యుపరమైన హార్ట్ బ్లాక్ నిర్ధారణ జరిగిందన్నారు. ఇది గర్భంలోనే గుండె చప్పుళ్లను నియంత్రించే సంకేతాలు తీవ్రంగా దెబ్బతినే అరుదైన పరిస్థితిగా పేర్కొన్నారు.ఈ సమస్య తల్లి ఆటోఇమ్యూన్ వ్యాధి తో సంబంధం కలిగి ఉందని తెలిపారు.తద్వారా గుండె వైఫల్యం, హైడ్రోప్స్, ఆకస్మిక గుండె సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. పుట్టిన తర్వాత బ్రాడీకార్డియా కనిపించడంతో శిశువును ఎన్ఐసీయూ లో నిరంతర పర్యవేక్షణలో ఉంచడం జరిగిందని తెలియజేసారు. అనంతరం ఐసోప్రెనలైన్,ఇతర ఔషధాల సహాయంతో గుండె స్పందనను విజయవంతంగా స్థిరపరిచామన్నారు.ముందస్తు పుట్టుక, శ్వాసకోశ ఇబ్బందులు, తీవ్రమైన గుండె పనితీరు లోపం వంటి అనేక సవాళ్లను సమర్థవంతంగా నిర్వహించామని,శిశువు 14 రోజులు వెంటిలేటర్ సహాయంతో ఉండి, తరువాత ఒక వారం ఆక్సిజన్ మద్దతు పొందిందన్నారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్యంగా ఉందని హార్ట్ బ్లాక్ నియంత్రణకు మెడిటేషన్ ఇచ్చి డిశ్చార్జ్ చేసినట్లు తెలియజేసారు.



# గీతంలో షోర్ ఫెస్ట్ ప్రారంభం











**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** యువతలో ప్రతిభను వెలికితీయడానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహించే తీరప్రాంత ఉత్సవం "షోర్‌ఫెస్ట"ను శుక్రవారం బాలయోగి కళాప్రాంగణంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, విధ్యతో పాటు సాంస్కృ?తిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాశానికి దోహదపడతాయన్నారు. స్టార్టప్ ఆలోచనలపై విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన అందరి దృష్టి ఆకర్షించింది. కార్యక్రమంలో వివిధ కళాశాలలో విద్యార్థులను ఆహ్వానిస్తూ సంప్రదాయ గీతాలు, నృత్యాలతో పాటు లఘుచిత్రప్రదర్శన సాంకేతిక పోటీలు, వకృ త్వ, వ్యాసరచన, క్రీడా పోటీలను ఈ తీర ప్రాంత ఉత్సవంలో భాగంగా నిర్వహించనున్నట్లు గీతం కేంపస్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్ తెలిపారు. కార్యక్రమంలో గీతం కేంపస్ సెక్యూరిటి డైరక్టర్ కె.మధు, వివిధ కళాశాలల డీన్‌లు, డైరక్టర్‌లు, విభాగాధిపతులు పాల్గొన్నారు. మార్చి 1వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుక ల్లో రాష్ట్రంలోని వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో మొదిటి రోజైన శుక్రవారంనాడు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. గీతంలోని వివిధ వేధికలపై సంగీత, నృత్య కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విర్ల్‌పూల్ ప్రోట్టాన్ ఎన్ఎక్స్ట్ ఆవిష్కరణ

## - ఆధునిక భారతీయ గృహాల కోసం అత్యుత్తమ సౌందర్యంతో పాటు మెరుగైన పనితీరుని మిళితం చేసే ఒక విప్లవాత్మక 3 డోర్ రిఫ్రిజిరేటర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** గృహోపకరణాల రంగంలో అగ్రగామి సంస్థ విర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఆధునిక భారతీయ గృహాల కోసం రిఫ్రిజిరేషన్‌ను సరికొత్తగా పునర్నిర్వచించే విప్లవాత్మక 3 డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణి ప్రోట్టాన్ ఎన్ఎక్స్ట్‌ను ఆవిష్కరించింది. ప్రోట్టాన్ ఎన్ఎక్స్ట్ శ్రేణి ఒక ప్రత్యేకమైన నమూనాను, సమకాలిన కళాత్మక దృక్పథంతో కూడిన అత్యుత్తమ శీతలీకరణ (కూలింగ్) పనితీరుతో పాటు అధునాతన శైలిని అందిస్తుంది. భారతీయ వినియోగదారులు మెరుగైన పనితీరుతో పాటు ఆకర్షణీయమైన ఆకృతులను కలిపి ఉండే ఉపకరణాల కోసం ఎక్కువగా చూస్తున్నందున, ఆధునిక గృహాలలో అత్యుత్తమ పనితీరుతో పాటు సౌందర్య అలంకరణకు కూడా సమాన ప్రాముఖ్యత ఏర్పడింది. ప్రోట్టాన్ ఎన్ఎక్స్ట్ శ్రేణి 3 డోర్ రిఫ్రిజిరేటర్లు ఆలోచనాత్మకంగా రూపొందించిన 3 గదుల నమూనాను (డోర్ ఫార్మాట్) కలిగి ఉన్నాయి, ఇది చల్లదనాన్ని నిలిపి ఉంచే సామర్థ్యంతో పాటు నిల్వ నిర్వహణను మెరుగుపరచడమే కాకుండా, నేటి నవీన గృహాలంకరణ శైలిలో అతుకులు లేకుండా కలిసిపోయేలా ఉండి, నివసించే ప్రదేశం యొక్క మొత్తం ఆకర్షణను పెంచుతుంది. ఈ కొత్త శ్రేణి వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క నైపుణ్యం కలిగిన ఆవిష్కరణలైన ఫాస్టెస్ట్ కన్వర్టిబుల్, 6వ సెన్స్ టెక్నాలజీ, ఓజోన్ రిఫ్రెష్ టెక్నాలజీ వంటి వినియోగదారుల అవసరాలను తీర్చే ప్రత్యేకతలపై ఆధారపడి రూపొందించబడింది. ఈ కొత్త ఉత్పత్తి విడుదల గురించి వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ నకుల్ తివారీ మాట్లాడుతూ: "భారతీయ గృహాలు నేడు తమ రిఫ్రిజిరేటర్ల నుండి చాలా ఎక్కువ ఆశిస్తున్నాయని – మెరుగైన స్పేస్ వినియోగం, ఎక్కువ కాలం తాజాదనం మరియు తక్కువ శక్తి వినియోగం – ఇవన్నీ ఆకర్షణీయంగా మరియు ఆధునికంగా కనిపిస్తూనే ఉండాలని పేర్కొంటూ ప్రోట్టాన్ ఎన్ఎక్స్ట్‌తో అత్యుత్తమ శీతలీకరణ.

# పీఎం జన్మన్ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు వెంటనే ఖాతాల్లో జమ చేయాలి

**- పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి - యూనిట్ కాస్ట్ 10 లక్షలకు పెంచాలిలి - పీఎం జన్మన్ లబ్ధిదారుల ధర్నాలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్**



**హుకుంపేట, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాడేరు మోదకొండమ్మ తల్లి గుడి నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ఐటీడీఏ ముందు మహాధర్నా నిర్వహించడం జరిగింది. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మాన్నపడాల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాధర్నాలో సంఘీభావం తెలపడానికి వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ,పీఎం జన్మన్ స్కీమ్ 2023లో భారత ప్రభుత్వం అత్యంత వెనుకబడిన పి.టి.జి. తెగల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి 24వేల కోట్ల రూపాయలతో పథకం ప్రారంభించిన మోడీ ప్రభుత్వం నేటి బడ్జెట్‌లో చిల్లి గవ్వ కూడా కేటాయించకపోవడం వల్లనే లబ్ధిదారుల గృహాలు మొండి గోడలే దర్శనం ఇస్తున్నాయని" విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాయలు రాయితీ ఇచ్చి నిరుపేదలైన ఆదివాసులకు ఇల్లు బకాయి సొమ్ము చెల్లించడానికి జాప్యం చేయడం తగదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు లక్షల 39 వేల రూపాయలు యూనిట్ కాస్ట్‌గా నిర్ణయించడం తగదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా యూనిట్ ధర 10 లక్షలు పెంచాలని కోరారు. ఆదివాసీల పోరాటం వల్ల అదనంగా ఒక్క లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పెంచినట్లు జీవో నెం.9 విడుదల చేసి సంవత్సర కాలం దాటినా ఏ ఒక్క లబ్ధిదారుడికి చిల్లి గవ్వ కూడా చెల్లించలేదని, మరోవైపు పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడం చాలా బాధాకరమని, ఆదివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆదివాసులు వ్యతిరేకిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు, బాక్సైటు మైనింగ్ దోపిడీలో ఉన్న శ్రద్ధ... ఆదివాసుల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ లేదని విమర్శించారు. పీఎం జన్మన్ పథకంలోని 12 రకాల సౌకర్యాలు (విద్య, వైద్యం, మంచినీరు, రోడ్లు, విద్యుత్ మొదలైనవి) పి.టి.జి. గ్రామాలకు పూర్తి చేయాలి. ట్రైబల్ సప్లైన్‌లో నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదని, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని కచ్చితంగా అమలు చేయాలని కోరారు. పీఎం ఆవాస్ యోజన 2.0 సర్వేలో చేరిన అందరికీ కొత్త ఇళ్లు మంజూరు చేయాలి. జనరల్ గిరిజనుల గ్రామీణ హౌసింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి. ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం కేటాయించిన 27 వేల రూపాయల్లో ఒక్క రూపాయి కూడా మంజూరు చేయకపోవడంతో పీఎం జన్మన్ లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోలేకపోయారని, అధికారులు తప్పులు లెక్కలతో నిర్మాణంలో పురోగతి ఉన్నట్లు చూపిస్తున్నారని, వాస్తవ పరిస్థితి విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఆదివాసి నిరుద్యోగులు చాలా కాలం నుండి స్పెషల్ డీఎస్సి సాధన కోసం ఉద్యమిస్తున్నారని, ఎన్నికల ముందు 100% రిజర్వేషన్ ఇస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు వాటిని విస్మరించి కాలయాపన చేస్తున్నారని, అల్లూరి జిల్లాలో మొత్తం 54 మందికి మాత్రమే మెగా డీఎస్సీలో ఆదివాసులు ఉద్యోగం పొందడం రాజ్యాంగ దిక్కారమన్నారు. 100% ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ అమలుకు ఈ అసెంబ్లీ సమావేశంలో బిల్లు పెట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అసెంబ్లీలో ఆదివాసి సమస్యలు పరిష్కారం కోసం చర్చించడం మానేసి రాజకీయ రగడ కోసం కల్తీ లడ్డు పేరుతో ప్రజా సమస్యను దారిమళ్లిస్తున్నారని, అధికార ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే వైఖరి కలిగి ఉండడం అన్యాయమన్నారు. కులమతాలకు అతీతంగా కల్తీ నెయ్యి లడ్డు విషయంలో సిట్ నివేదిక బహిర్గతం చేయాలని, చిత్తశుద్ధి ఉంటే బాధ్యులను శిక్షించాలని అన్నారు. ఆదివాసులు నిర్వహిస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, భవిష్యత్తులో ఆదివాసులు నిర్వహించే ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొంటామని అన్నారు. ఆదివాసులకు న్యాయం చేయకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. జిల్లాలోని 11 మండలాల నుంచి పీఎం జన్మన్ లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మహాధర్నాలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పల నరసయ్య ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్ జిల్లా సహాయ కార్యదర్శి బాలయ్య సాగిన చిరంజీవి , సత్యనారాయణ సూర్యనారాయణ, బుజ్జిబాబు,చినబాబు, సోమన్న ఎస్. చిట్టిబాబు నర్సయ్య బుజ్జిబాబు సూరిబాబు కృష్ణారావు గంగాధరం తదితరులు మాట్లాడారు.

# తానం బాలుర హాస్టల్ లో పోలీసులు తనిఖీలు



**పరవాడ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్.ఐ. బి. కృష్ణారావు ఆధ్వర్యంలో శుక్రవారం తానం బీసీ బాలుర వసతి గృహంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మరియు వారిని మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా విద్యార్థుల గదులను పరిశీలించగా ఎటువంటి అనుమానాస్పద వస్తువులు గానీ, మత్తు పదార్థాలు గానీ కనబడలేదనీ పోలీస్ స్టేషన్ నుండి విడుదలైన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్యపరమైన మరియు చట్టపరమైన పరిణామాలు వివరించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించబడింది. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 125 మంది విద్యార్థులు మరియు వసతి గృహ వార్డెన్ పి.కె.వి. నారాయణరావు పాల్గొన్నారు. ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలియజేశారు.

# అక్రమ నిర్మాణాల పల్లకి మోస్తున్న టిపివో ప్రవీణ్ కుమార్

**- నా జోన్ కి నేనే కమిషనర్ని - అక్రమ నిర్మాణాలు నిర్మించే విషయాల్లో తగ్గేదే లేదు - షోకాస్ నోటీస్ ఇచ్చిన భయం లేదు కమిషనర్ మాట లెక్కచేయని టీపివో**

**- కమిషనర్కు సవాల్ విసురుతున్న టీపివో**

**గోపాలపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మహావిశాఖ నగరపాలక సంస్థ నార్త్ జోన్ పట్టణ ప్రణాళిక విభాగం, 53వ వార్డు,298వ సచివాలయం, హుస్సేన్ నగర్, బిఏ నెంబర్: 1086/2255/బి/జడ్/ఎం.ఈ.ఎం/2025 అనుమతులు కలిగిన బిఏ నెంబర్తో స్టేట్ జి ప్లస్ టు నిర్మాణానికి అనుమతులు పొంది ఉండగా ప్లానింగ్ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ స్టిల్ట్ జి ప్లస్ త్రీ నిర్మాణాన్ని కొనసాగించారు ఎటువంటి అనుమతులు లేకుండా సదరు బిల్డర్ గుప్త అదనపు నిర్మాణం నిర్వహించారు ఈ నిర్మాణంపై పలు ఫిర్యాదులు రావడంతో నాలుగు రోజులు క్రితం ఈ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ ఏసిపి తిరుపతిరావు, టిపిఓ ప్రవీణ్ కుమార్,ప్లానింగ్ సెక్రటరీ శ్రావణి,అక్రమ నిర్మాణం పై రంధ్రాలు చేసి చర్యలు తీసుకున్నారు చర్యలు తీసుకున్న రెండు రోజులకే మరలా తిరిగి నిర్మించారు ఎటువంటి అనుమతులు లేకుండా ఎలా నిర్మించారు అని టౌన్ ప్లానింగ్ అధికారులు అడుగుటకు ప్రయత్నం చేయగా అధికారులు అందుబాటులో లేకపోగా ఫోన్స్ కి స్పందించలేదు ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరించారు అని స్థానికులు మండిపడుతున్నారు ఇదివరకే జీవీఎంసీ కమిషనర్ ప్లానింగ్ అధికారులు పని తీరుపై మండిపడ్డారు అయినప్పటికీ నార్త్ జోన్ ఏసిపి, టిపిఓ, 298 ప్లానింగ్ సెక్రటరీ కమిషనర్ ఆదేశాలను సైతం బేకాతరు చేస్తూ అక్రమ నిర్మాణదారులకు కొమ్ము కాస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు జీవీఎంసీ కమిషనర్ ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకొని సహకరించిన అధికారులు శాఖా పరమ చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ డిమాండ్ చేస్తున్నారు.




# మార్చి 1న చింతలపూడిలో వనవాసి కళ్యాణ యోజన.

**- ఎనిమిది గ్రామాల గిరిజనులకు స్టీల్ వంట సామాగ్రి, రగ్గులు పంపిణీ - భారత్ వికాస పరిషత్, పౌర్ణమి సేవా సంస్థ, నిర్మల చారిటబుల్ సంస్థలు ఆద్వర్యంలో నిర్వహణ**



**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** భారత్ వికాస పరిషత్, పౌర్ణమి సేవా సంస్థ, నిర్మల చారిటబుల్ సంస్థలు ఆద్వర్యంలో మార్చి 1వ తేదీ ఉదయం పది గంటలకు దేవరాపల్లి మండలం చింతలపూడి గ్రామంలో ' వనవాసి కళ్యాణ యోజన ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భారత వికాస పరిషత్ రీజనల్ కార్యదర్శి సిల్లా గోపాలరావు అన్నారు. పట్టణంలోని కల్యాణి నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్కృతీ, సాంప్రదాయలను ప్రజలదరూ సమానంగా అలవర్చుకోవాలని , తోటి గిరిజన కుటుంబాలు కూడా సమసమాజంలో సమాన హక్కులతో పరివర్తనం చెందేలా, గిరిజనులకు కూడా చైతన్యం కలిగించేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు మాట్లాడుతూ గిరిజనులకు తమ సంస్థ నుంచి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. నిర్మల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిర్మల మాట్లాడుతూ దేవరాపల్లి మండలం చింతలపూడి గ్రామం, కొత్తూరు, వంతువానిపాలెం, కోరడ, బల్లిపురం, కొక్కులబంద, నేరలపూడి, బోదిగారువు, సమ్మెద గ్రామాల నుంచి 60 గిరిజన కుటుంబాలకు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారత వికాస పరిషత్ అనకాపల్లి శాఖ అధ్యక్షులు ఎస్వీ వర్మ, పౌర్ణమి సేవా సంస్థ ఉపాధ్యక్షులు పెంటకోట ఆదికోటి తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 15 వినతులు

**- జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 15 వినతులు స్వీకరించడమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించ్చదుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 15 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 01, ఈస్ట్ జోన్ కు 05, సౌత్ జోన్ కు 02, నార్త్ జోన్ కు 04, పెందుర్తి జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# డేటా సెంటర్ల పేరుతో భూ బాగోతం

**-తర్లువాడ లో గూగుల్ సెంటర్ పేరిట భారీగా పెరిగిన భూమి ధరలు -మళ్లీ రూట్ మార్చి ఇతర ప్రాంతాల పేర్లు ప్రకటన - ఆ పరిసర ప్రాంతాల్లో భూ వ్యాపారానికి సన్నద్ధమైన నేతలు**



**విశాఖపట్నం, ప్రత్యేక ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** రియల్ బూమ్ ఒక్కసారి పడుకోవడంతో దాన్ని లేపడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో రాజకీయ నేతలు కుమ్మక్కై జాకీలు పెట్టి మరీ డేటా సెంటర్లు పేరుతో భూ వ్యాపారానికి విశాఖ జిల్లాలో తెర లేపారు. ముందు గూగుల్ పేరు చెప్పి తర్వాత ఆదాని కి విశాఖలో విలువైన భూములను కట్టుబట్టేందుకు కూటమి సర్కార్ కుట్ర చేస్తుంది. పేర్లు మార్చి భూములను డేటా సెంటర్ల , సెమీ కండక్ట్ ప్లాంట్ల పేరుతో విలువైన భూములను కారు చౌకగా కట్టబెట్టే కుట్రను చేస్తున్నారని తెలుస్తుంది. ఆనందపురం మండలం తర్లువాడ కొండ సమీపంలో రూ.1 .36 లక్షల కోట్ల పెట్టుబడితో ఒక గిగా వాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో పాటు అక్కడ పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఇక్కడ ఉన్న 300 ఎకరాలతో పాటు మరో 170 ఎకరాలను ఆదానికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుంది. అడవివరం జైలు స్థలానికి బదులు మధురవాడలో ప్రభుత్వం ఇచ్చిన 106 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆదాని గూగుల్ సెంటర్ కు ఇవ్వడం కోసం ఏపీఐఐసీకి అప్పగించాలంటూ జిల్లా రెవెన్యూ అధికారులు ఇప్పటికే సింహాచలం దేవస్థానానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు గూగుల్ సెంటర్ ను అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఏర్పాటు అంటూ ప్రచారాన్ని మొదలు పెట్టారు. కొన్ని రోజులపాటు ఆ పరిసర ప్రాంతాల్లో భూములు ధరలు పెరిగి భూ వ్యాపారం చేసుకోవచ్చని రియల్ ఎస్టేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చి తద్వారా వచ్చే కమిషన్లకు రాజకీయ నేతలు కక్కుర్తి పడి ఈ రకమైన ద్వంద ప్రకటనలు చేస్తున్నారని అనేకమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తర్లు వాడ పరిసర పది కిలోమీటర్ల దూరంలో అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు గజం ధర అమాంతంగా పెంచేశాయి. 10 వేలు ఉన్న గజం ధర ఇప్పుడు 20, వేల నుంచి 30 వేల వరకు విఎంఆర్డిఏ అనుమతులు పొందిన లేఔట్ లో అమ్మకాలు మొదలుపెట్టాయి. మరి కొంతమంది పంచాయతీ లేఅవుట్లు పేరిట ఇబ్బడి ముబ్బడిగా అనధికార లేఔట్లు వేసి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. విశాఖ , అనకాపల్లి జిల్లాలో రాంబిల్లి తోపాటు పలు ప్రాంతాల్లో కలిపి దాదాపు వేయి ఎకరాలు గూగుల్ పేరుతో ఆదానికి కట్టబెట్టే ప్రయత్నాలు జోరందుకున్నాయి.

# స్వచ్ఛతలో విశాఖ ప్రధమ స్థానానికి సినీతారల మద్దతు

**- జీవీఎంసీ అదనపు కమీషనర్ పి.నల్లనయ్య**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగర స్థాయిని ఎప్పుడు నిలబెట్టుకుంటుందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో కూడా ప్రధమ స్థానం పొందేందుకు జివిఎంసి ప్రజల సహకారంతో నిత్యం కృషి చేస్తుందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో విశాఖ నగరం ప్రధమ స్థానం పొందేందుకు సినీతారల మద్దతు పలకడం స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ అదనపు కమీషనర్ పి.నల్లనయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28, మార్చ్ 1వ తేదీన విశాఖ నగరం ఎసిఎ--విడిసిఎ క్రికెట్ స్టేడియం లో సినితారల క్రికెట్ మ్యాచ్ జరుగుచున్న సందర్భంగా శుక్రవారం సినితారలు శ్రీకాంత్, తరుణ్, సుదీర్ బాబు, ఓంకార్ తదితరులు ఒక ప్రముఖ హోటల్ లో జరిగిన పత్రికా సమావేశం లో విశాఖ నగరం దేశంలోనే స్వచ్ఛ సర్వేక్షన్ లో పరిశుభ్ర నగర పోటీలలో ప్రధమ స్థానం పొందేందుకు "ఐ సపోర్ట్ వైజాగ్" అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ వారి మద్దతును తెలుపుతూ విశాఖ నగర ప్రజలందరూ కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వ్యర్థాలను విభజించి జివిఎంసి వాహనాలకు అందించాలని విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దేందుకు సహకరించాలని సందేశాన్ని ఇవ్వడం జివిఎంసి కి సహకరించడం అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని అదనపు కమీషనర్ తెలిపారు. విశాఖ నగర ప్రజలు జరుగబోయే స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 కు సహకరిస్తూ విశాఖ నగర పరిశుభ్రత పై, వ్యర్థాల విభజన పై, తదితర వాటిపై తమ అమూల్యమైన అభిప్రాయాలను సర్వే బృందాలకు తెలిపి విశాఖ నగర అభివృద్ధి కి సహకరించాలని నగర ప్రజలకు అదనపు కమీషనర్ విజ్ఞప్తి చేసారు.

# గీతంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం (బార్క్) శాస్త్ర వేత్త ప్రొఫెసర్ ఎస్.సంతోష్‌కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని సర్ సివిరామన్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన కేన్సర్ రేడియో థెరిపి అనే అంశంపై ప్రసంగించారు. సైన్స్ కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతోందని విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. శాస్త్ర విజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత కాలంలో వివిధ విభాగాల మధ్య సంయుక్త అధ్యయనాలు అవసరం అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేయడంలో వెనకడుగు వేయరాదన్నారు. పరిశోధన, అభివృద్ధి, ఫలితాలను సమాజానికి బదలాయించడంలో మరింత శక్తివంతంగా కృషి చేయాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ మరియు శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ మాట్లాడుతూ గీతంలో సైన్స్ పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, దాదాపు రూ.100 కోట్లతో అధునాతన ప్రయోగశాలలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం డీన్ ప్రొఫెసర్ ఎస్.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పరిశోధనలు జరపడానికి పెద్దపెద్ద ప్రయోగశాలలు, నిధులు అవసరం లేదని సర్ సి.వి.రామన్ నిరూపించారని తెలిపారు. చుట్టూ ఉన్న సమాజం, ప్రకృతి, ప్రపంచంలోని ప్రతి అంశాన్ని పరిశోధన వస్తువు కింద తీసుకుని అన్వేషణ జరిపితే మంచి శాస్త్రవేత్తలుగా మారవచ్చునన్నారు. వివిధ విభాగా అధిపతులు, శాస్త్రవేత్తలు, సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పదవి విరమణ చేయనున్న నర్సీపట్నం డి ఎల్ పి ఓ మూర్తి

**- సన్మానించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** నేడు పదవి విరమణ చేయనున్న నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ ఎస్ ఎన్ మూర్తి ని జిల్లా కలెక్టర్ విజయకృష్ణ న్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో శాలువ తో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేస్తున్న మూర్తి శేష జీవితం సంతోషకరంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో డి ఎల్ పి ఓ మూర్తి అనేక హోదాలలో పనిచేసే చివరగా డివిల్పిఓగా పదవి విరమణ చేయనున్నారు.

## పదవి విరమణ కార్యక్రమం విజయవంతం చేయాలి



**రావికమతం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** చోడవరం డివిజన్ ఫారెస్టర్ రేంజర్ పి వి రవి వర్మ పదవి విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడివాడ సెక్షన్ ఫారెస్టర్ శేఖర్ బాబు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అటవీ శాఖలో వివిధ హోదాలలో 36 సంవత్సరాలు ఎటువంటి మచ్చ లేకుండా విధులు నిర్వహించిన రవి వర్మ శనివారం పదవి విరమణ పొందుతున్నారని తెలిపారు. ఇటువంటి మహోన్నత వ్యక్తిని సన్మానించుకోవడం అటవీ శాఖలో ప్రతి ఉద్యోగికి బాధ్యతని తెలిపారు. చోడవరం రేంజర్ కార్యాలయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి రేంజర్ పరిధిలో అందరూ ఉద్యోగులు హాజరుకావాలని ఆయన కోరారు.

## నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

**– జిల్లాలో 2,53,987 మందికి రూ.107.67 కోట్లు విడుదల**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** వచ్చే నెల 1వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ నిర్ణయానుసారం ఈ నెల 28వ తేదీననే శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. మార్చి నెలకు సంబంధించి జిల్లాలో మొత్తం 2,53,987 మంది లబ్ధిదారులకు రూ.107,67,95,000 పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అనకాపల్లి జోన్‌తో పాటు రెండు మున్సిపాలిటీలు మరియు 24 గ్రామీణ మండలాల్లో శనివారం ఉదయం 5 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సాధ్యమైనంతవరకు శనివారమే 100 శాతం పంపిణీ పూర్తిచేయాలని, ఏవైనా కారణాలతో ఆ రోజున అందుకోలేని లబ్ధిదారులకు మార్చి 2వ తేదీ సోమవారం పింఛన్ అందజేయాలని సూచించారు.

## వీధి దీపాలకు ఎల్ఈడి బల్బుల అలంకరణ

**– ప్రారంభించిన జనసేన పార్టీ ఇంచార్జ్ రామ్కీ**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** పట్టణం సుందరీకరణలో భాగంగా నేషనల్ హైవే బైపాస్ రింగ్ జంక్షన్ వద్ద నుంచి శారద నది వంతెన వరకు మరియు నేషనల్ హైవే పూడిమడక జంక్షన్ వద్ద నుంచి గుండాల జంక్షన్ వరకు సుమారు 265 రోడ్ సెంటర్ వీధి లైట్స్ స్తంభాలకు కు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులుకొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు జీవీఎంసీ ద్వారా ఎల్ఈడి రోప్ లైట్స్ ఏర్పాటు చేశారు వీటిని శుక్రవారం రాత్రి జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషన్ చక్రవర్తి , పట్టణ ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ, జీవీఎంసీ అధికారులు, వార్డ్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రవచన కర్త సౌజన్యకు హోంమంత్రి అనిత సన్మానం

**– ఉపమాక వెంకన్న వార్షిక తిరు కళ్యాణోత్సవంలో అభినందనలు**

**– హైదరాబాద్ లోని ప్రవచనం చేయమని ఆహ్వానం**



**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన మహిళా కీర్తి రత్న అవార్డు గ్రహీత అల్లాడ బాల సౌజన్య కుమారిను రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం సన్మానించారు. ఉపమాక వెంకన్న వార్షిక తిరు కల్యాణోత్సవాలలో భాగంగా ప్రవచన కర్తగా వ్యవహరించినందుకు అభినందించారు. అనంతరం కనక ధార కోసం సుమారు 15 నిముషాలు మాట్లాడి హైదరాబాద్ లోని ప్రవచనం చేయాలంటూ ఆహ్వానించారు. ఉపమాక వెంకన్న సాక్షిగా లక్షల మంది భక్తజన సంద్రం మధ్యన సన్మానించడం పట్ల అనకాపల్లి ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బ్లూ జెట్ గ్రౌండ్ బ్రేకింగ్ లో భారీ బందోబస్తు



**అనకాపల్లి , ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** దేవప్రసాద్ మరియు పరవాద డీఎస్పీ మోహన్ రావు కార్యక్రమ స్థలాన్ని సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. పార్కింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ మార్గాలు, వేదిక భద్రత, ప్రజల రాకపోకలు వంటి అంశాలపై నిర్వాహకులతో చర్చించారు.ఈ ఉన్నతాధికారుల బందోబస్తు పరిశీలన రాంబిల్లి మండలంలోని బ్లూ జెట్ కంపెనీ ప్రాంగణంలో ఈ నెల 28వ తేదీన మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా నిర్వహించనున్న గ్రౌండ్ బ్రేకింగ్ కార్యక్రమం నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను ఉన్నతాధికారులు సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (అడ్మిన్) కార్యక్రమానికి విఐపి హాజరయ్యే అవకాశం ఉన్నందున, ఎటువంటి చోటుచేసుకోకుండా అవాంఛనీయ సంఘటనలు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట్ల బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. కార్యక్రమం సాఫీగా, విజయవంతంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# ఉపాధితో పాటు ఆస్తులను పంచాయతీలకు ఇస్తున్నాం

**– ఏప్రిల్ 1 నుంచి వీబీ జీ రామ్ జీ గా ఉపాధి హామీ పథకం – ఆరు వారాల పాటు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు – శ్రామికులకు 100 నుంచి 125 రోజులు పనులు పెంపు – ఏపీఓ సుప్రియా**



**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా శ్రామికులకు ఏడాదికి వంద రోజులు పని కల్పించడంతోపాటు ఆయా గ్రామాలకు మరిన్ని ఆస్తులను అందజేస్తున్నామని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ సుప్రియా అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం మండల స్థాయిలోనే విలేకరుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంగా ఉపాధి హామీ పథకం పేరు మార్పును కేంద్ర ప్రభుత్వం మార్పు చేసిందన్నారు. ఉపాధి హామీ పథకం కొత్త పేరుతో పాటు మరిన్ని కొత్త అంశాలను చట్టంలో చేర్చారని, ప్రధానంగా 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచారని అన్నారు. శ్రామికులకు పని కల్పించడంలో పాటు సదరు పనుల వలన ఆయా గ్రామాలకు, పంచాయతీలకు మరిన్ని ఆస్తులను ఉపాధి హామీ పథకం అందజేస్తుందన్నారు. చెరువుల పూడికతీత వలన భూగర్భ నీటి నిల్వలు పెంచడం, చెక్ డ్యాంలు నిర్మించడం, పంట చెరువులు తవ్వడం, ఫామ్ పాండ్స్ వంటివి ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ నీటి నిల్వలు పెరగెతున్నాయని, అన్నింటికంటే నీరే ప్రధానం కాబట్టి భూగర్భ జలాల పెంపు ఉపాధి హామీ ద్వారా చేస్తున్నామన్నారు. 60:40 రేషియోలో గ్రామాల్లో భవనాలు, సీసీ, బీటీ రోడ్లు వేయడం జరిగిందని, ఈ ఆస్తులు ఏ ఏ గ్రామాల్లో ఎంతెంత చేశారో గ్రామ సభలు పెట్టి ప్రజలకు వివరించాలని కోరారు. నేటి నుంచి ఆరు వారాలపాటు గ్రామ సభలు నిర్వహించాలని ఒక్కోవారం ఒక్కో నినాదంతో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. మొదటి వారం ఫిబ్రవరి 27 నుంచి మార్చి 2 వరకు అపోహ వెర్సెస్ వాస్తవం శీర్షికన కొత్త చట్టం ద్వారా కలిగే ప్రయోజనాలను గ్రామ సభలో ప్రజలకు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్వర్ణ సచివాలయ సిబ్బంది వివరించాలన్నారు. రెండవ వారం మార్చి 3 నుంచి 7 వరకు రైట్స్, ప్రొటెక్షన్, ప్రతిజ్ఞ డే శీర్షికన, మూడవ వారం మార్చి 9 నుంచి 14 వరకు వికసిత్ భారత్ గ్రామ్ సంవాద్, నాల్గవ వారం 16 నుంచి 21 వరకు అహింస నుండి హక్కుల వరకు, ఐదవ వారం మార్చి 23 నుంచి 28 వరకు పంచాయతీ రాజ్ కార్యకర్తలతో సంభాషణ, కొత్త చట్టంపై అవగాహన, ఆరవ వారం మార్చి 29 నుంచి 30 వరకు వికసిత్ భారత్ శ్రామికులకు సన్మానం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఆర్. పూర్ణిమాదేవి, ఏపీడీ మణికుమార్, ఎంపీడీఓ ఆశాజ్యోతి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, వీఆర్వీలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కె వల్లాపురం గ్రామంలో డ్రైనేజ్ సిసి రోడ్డు శంకుస్థాపన చేస్తున్న కూటమి నాయకులు

**వి మాడుగుల, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మండలం కె వల్లాపురం గ్రామంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మంజూరు చేసిన ఎం జి ఎన్ ఆర్జి ఎస్ నుండి. 5 లక్షలతో డ్రైనేజీలు సి సి రోడ్డు శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బగుదు సీతారామయ్య గ్రామ శాఖ టిడిపి ప్రధాన కార్యదర్శి కలవల పల్లి సోమన్న దొర జనసేన నాయకులు, మై చర్ల అర్జున గణపతి నాయుడు జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు దామ రౌతు అశోక్ స్కూల్ కమిటీ చైర్మన్ తాళ్లపరెడ్డి ఎల్లయ్య దొర దండు చంద్రరావు త్రినాథ్ అర్జున కిరణ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బెల్లం మార్కెట్ భూమి నిషేదిత జాబితాలో పెట్టాం

**- జిల్లా రిజిస్ట్రార్కి ఉత్తర్వులు జారీ - రికార్డులలో భూ సరళీకరణ చేయడమైంది - ఎండోమెంట్ భూములు ఎవరికీ ధారాదత్తం కావు - ఏపీ రెవెన్యూ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వివరణ**

అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: పట్టణంలోని నార్త్ -2 గ్రామ సర్వే నెంబర్ 1539/5 లో గల విస్తీర్ణం 2.49 ఎకరాల నిషేదిత భూముల తొలగింపు విషయమై గత కొన్ని రోజులుగా వాస్తవానికి విరుద్దంగా ప్రచురితమవుతున్న కథనాలపై వాస్తవాలు తెలియజేయుటకు శుక్రవారం అనకాపల్లి జిల్లా రెవిన్యూ ఉద్యోగుల తరపున అసోషియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు సింగంపల్లి వాసు, వై. శ్రీరామమూర్తిలు విలేకరుల సమావేశం హోటల్ విజయ రెసిడెన్సీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 సం. లో కాండ్రేగుల అప్పారావు అనువారు అనకాపల్లి నార్త్ -2 గ్రామ సర్వే నెంబర్ 1539/5 లో గల విస్తీర్ణం 2.49 ఎకరాలు భూమి వారసత్వంగా దాఖలు పడినది అని 22-ఏ నిషేదిత భూముల తొలగింపు చెయ్యమని దరఖాస్తు చేసి యున్నారని, సదరు దరఖాస్తును కార్యాలయ రికార్డుతో పరిశీలించి అప్పటి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారు, పై భూమి 22-ఏ నిషేదిత భూముల జాబితా లో 22ఏ(1)సీ లో దేవాదాయశాఖ భూమి క్రింద నోటిఫై అయియున్నందున దరఖాస్తుదారుడు యొక్క అర్జీని తిరస్కరించడం జరిగిందన్నారు. తదుపరి 2021 సం, లో కాండ్రేగుల అప్పారావు భార్య కాండ్రేగుల చినతల్లి అనువారు అనకాపల్లి జిల్లా, అనకాపల్లి మండలం, అనకాపల్లి నార్త్ -2 గ్రామ సర్వే నెంబర్ 1539/5 లో గల విస్తీర్ణం 2.49 ఎకరాల భూమి వారసత్వంగా దాఖలు పడినది అని 22-ఏ నిషేదిత భూముల తొలగింపు చెయ్యమని దరఖాస్తు చేసి యున్నారు. సదరు దరఖాస్తును కూడా కార్యాలయ రికార్డుతో పరిశీలించి అప్పటి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారు, పై భూమి 22-ఏ నిషేదిత భూముల జాబితా లో 22ఏ(1)సీ లో దేవాదాయశాఖ భూమి క్రింద నోటిఫై అయియున్నందున, సదరు అర్జీని కూడా తిరస్కరించడం జరిగిందన్నారు.
తదుపరి కాండ్రేగుల అప్పారావు భార్య కాండ్రేగుల చినతల్లి అనువారు మరలా అనకాపల్లి నార్త్ -2 గ్రామ సర్వే నెంబర్ 1539/5 లో గల విస్తీర్ణం ఎ 2.49 ట్లు భూమిని 22-ఏ నిషేదిత భూముల తొలగింపు చెయ్యమని అనకాపల్లి జిల్లా కలెక్టర్ వారికి చేసుకున్న దరఖాస్తు పై ఈ కార్యాలయ రికార్డు, వేబ్లాండ్ రికార్డు, తహసిల్దార్ వారి కార్యాలయ రికార్డుతో పునః పరిశీలించగా పై సర్వే నెంబర్ యొక్క పూరా విస్తీర్ణం 2.49 అయ్యి, ఇనాం భూమిగా ఉండి 22ఏ(1)సీ లో దేవాదాయశాఖ భూమి క్రింద నోటిఫై అయ్యి ఉన్నప్పటకీ, పై విస్తీర్ణం లో ఎ 1.38 ట్లు భూమిని 1989 సంవత్సరం లో బెల్లం మార్కెట్ యార్డు ఏర్పాటు నిమిత్తం ఇతర సర్వే నెంబర్ లతో పాటుగా మొత్తం ఎ 30.37ట్లు భూమిని భూ అధిగ్రాహన చేసినట్లుగా గుర్తించడంతోపాటుగా, ఆ మొత్తం భూమి 22-ఏ నిషేదిత భూముల జాబితా 22ఏ(1)బీ లో నమోదు కాకపోవడం గుర్తించడం జరిగిందని, వెంటనే అనకాపల్లి నార్త్ -2 గ్రామ సర్వే నెంబర్ 1539/5ఏ లో గల విస్తీర్ణం ఎ 1.38 ట్లు తో కలపి భూ అధిగ్రాహన చేసిన ఇతర భూములు మొత్తం 30.37 ఎకరాల భూమిని నిషేదిత జాబితాలో పెట్టమని మాత్రమే జిల్లా రిజిస్ట్రార్, అనకాపల్లి వారికి ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగిందన్నారు. ఈ



విధంగా బెల్లం మార్కెట్ కొరకు సేకరించిన మొత్తం భూమిని సంరక్షణ చెయ్యడమే కాకుండా రికార్డులలో భూ సరళీకరణ చెయ్యడం జరిగింది తప్ప పత్రిక కథనాల ప్రచురించినట్లుగా దేవాదాయ భూములు ఎటువంటి అన్యాక్రాంతం కాబడి ఉండలేదని వివరించారు. ప్రస్తుతం అనకాపల్లి నార్త్ -2 గ్రామ సర్వే నెంబర్ 1539/5 లో గల మొత్తం విస్తీర్ణం 2.49 ఎకరాల భూమి 22ఏ(1)సీ లో దేవాదాయశాఖ భూమి క్రింద నోటిఫై అయి యున్నదని, 1.38 ఎకరాల భూమి 22-ఏ నిషేదిత భూముల జాబితా 22ఏ(1)బీ లో భూ అధిగ్రాహన భూమి క్రింద నోటిఫై అయి యున్నదని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు సింగంపల్లి వాసు, సెక్రటరీ వై. శ్రీరామమూర్తి, అసోషియేట్ ప్రిసిడెంట్ కొటారి సురేష్ నాయుడు, సిటీ ప్రెసిడెంట్ కే. విజయ కుమార్, ల్యాండ్ సెక్షన్ పర్యవేక్షకులు పి.వి.రత్నం, జిల్లా ఉపద్యక్షురాలు ఎం. జయశ్రీ, అనకాపల్లి డివిజన్ అధ్యక్షుడు వి. శేషు పాల్గొన్నారు.

## కొప్పాక వంతెన కింద గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యం

**- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు - సీఐ ప్రేమ్ కుమార్**

**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్న్యూస్:** పట్టణంలోని కొండ కొప్పాక బ్రిడ్జి సమీపంలోని ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి (వయస్సు సుమారు 45-50 సంవత్సరాలు) మృతదేహం శుక్రవారం లభ్యమైందని టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ జీ.ప్రేమ్ కుమార్ తెలిపారు. 27వ తేదిన మధ్యాహ్నం కొప్పాక గ్రామ ఇంచార్జి వీఆర్వో యాదల అప్పారావు ఇచ్చిన రిపోర్ట్ మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి తదుపరి సదరు వీఆర్వోతో పాటుగా సంఘటన స్థలానికి అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి, అనకాపల్లి టౌన్ సీఐ జీ.ప్రేమ కుమార్, ఎస్ఐ డీ.శ్రీనివాసరావు, ఇతర పోలీసు సిబ్బంది చేరుకొని సదరు కొప్పాక బ్రిడ్జి వద్ద ఉన్న మృతదేహాన్ని పరిశీలించగా అది ఒక గుర్తు తెలియని మగ శవం అయి ఉండి, మృతుడు యొక్క పోలికలు గుర్తించడానికి వీలు లేకుండా కుళ్లిపోయిందని, మృతుడి వివరాలు తెలుసుకునేందుకు తగిన ఆధారాలు దొరకలేదని, వెంటనే అనకాపల్లి జిల్లా క్లూస్ టీమ్ సభ్యుల సహాయంతో, అనకాపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి



మెడికల్ ఆఫీసర్స్ పర్యవేక్షణలో మృతునికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పూర్తిగా సదరు మృతుడి శరీరం పై ఎటువంటి గాయాలు లేవని నిర్ధారించారన్నారు. మృతుడు సుమారు 5 నుంచి 7 రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చునని, ఎండల తీవ్రత వలన మృతదేహం బాగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండి పురుగులు పట్టి గుర్తు పట్టుటకు వీలులేకుండా అయిందన్నారు. సదరు మృతుడి మరణానికి కారణాలను శోధిస్తున్నామన్నారు. మృతుడు పొడవు 5 అడుగుల 6 అంగుళాల ఉంటుందని, మృతుడు ధరించిన దుస్తులు ఆకుపచ్చ రంగు హాఫ్ హాండ్స్ నెక్ టీషర్టు, నలుపు రంగు కాటన్ షర్టు, మెడలో స్కై బ్లూ కలర్ పూసల దండ, బ్లాక్ కలర్ ప్లాస్టిక్ టైప్ రింగ్ కుడి చేతికి ధరించి ఉన్నదన్నారు. మృతుడి వయస్సు సుమారు 45 నుంచి 50 సం.ల మధ్య కలదని కావున మృతుని వివరములను తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఆర్టీఐ కమిషనర్ పీఎస్ నాయుడు నేడు విశాఖ రాక

విశాఖపట్టణం, ఫిబ్రవరి 27 : రాష్ట్ర సమాచార కమిషనర్ పీఎస్ నాయుడు శనివారం విశాఖపట్టణం విచ్చేస్తున్నారు. రెండు రోజుల పాటు జరగనున్న పర్యటనలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. రైలు మార్గం ద్వారా 28వ తేదీ ఉదయం 7.15 గంటలకు చేరుకుంటారు. అక్కడ నుంచి స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ కు చేరుకొని కాసేపు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సీతమ్మధారలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే మార్చి 01వ తేదీన మధురవాడ, పెందుర్తి, వడ్లపూడి గ్రీన్ సిటీ పరిధిలో జరిగే వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతారు. నగర పర్యటనలో భాగంగా ఆయన ప్రముఖ ఆలయాలను సందర్శించి దైవ దర్శనాలు చేసుకోనున్నారు. ఈ మేరకు అధికారిక ఏర్పాట్లు చేశారు.



## సీతమ్మధార వసతిగృహాల్లో విద్యార్థులకు టర్కీ టవల్స్ పంపిణీ

**- సంక్షేమ వసతిగృహాల మెరుగుదలకు ప్రభుత్వం కట్టుబాటు**



**విశాఖపట్నం,** సంక్షేమ శాఖల వసతిగృహాల్లో నివసిస్తున్న విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, చదువుకు అనుకూల వాతావరణం కల్పించడం లక్ష్యంగా పలు చర్యలు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో సాంఘిక సంక్షేమ శాఖ ఇటీవల సరఫరా చేసిన టర్కీ టవల్స్ను జిల్లా కలెక్టర్ లిఎం ఎం హరేంద్ర ప్రసాద్లి సీతమ్మధారలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం మరియు కళాశాల బాలుర వసతిగృహ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రభుత్వం అమలు చేస్తున్న నాణ్యమైన మెనూ సక్రమంగా అందుతున్నదా లేదా పరిశీలించారు. అలాగే సురక్షిత తాగునీరు, వైద్య సేవలు, హాస్టల్ పరిశుభ్రత, ఇతర సౌకర్యాలపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించిన ఆయన, విద్యార్థి దశలో కృషి, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య ద్వారానే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజానికి సేవ చేయగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కె. రామారావు, సర్వ శిక్ష అభియాన్ ఈఈ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# చేపలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ



**ఆమదాలవలస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**జాతీయ మత్స్య అభివృద్ధి మండలి, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చేపలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై ఆముదావలస కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేపలు, రొయ్యలు పరిశుభ్ర పరిస్థితులలో పట్టుబడి మరియు అమ్మకం చేపడితే వాటి నాణ్యత తక్కువ కాకుండా ఉంటుందని చేపలతో అనేక విధాలుగా ఉత్పత్తుల తయారీ ద్వారా ఆదాయం పెరుగుతుందని వాటి ద్వారా ఉత్పత్తులు తయారీ ద్వారా మార్కెట్లో డిమాండ్ ఉంటుందని శిక్షణా ననిపుణులు డాక్టర్ వీరాంజనేయులు, డాక్టర్ కోటేశ్వర్ తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చేపలను వివిధ రూపాలలో నాణ్యతను కోల్పోకుండా మార్కెట్ చేసుకోవడం ద్వారా మత్స్యకారులు ఆదాయం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. మత్స్యశాఖ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ చేపలను మానవ ఆహారంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉండే పుష్కలంగా పోషకాలు ఉంటాయని, నాణ్యతగా వినియోగదారులకు అందించే విధానం తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం




**ఆమదాలవలస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్** : మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల, కళాశాలలో చేరేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎంవి రత్నకుమారి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ లో మార్చి 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షకు హాజరుకానిచో పాఠశాల, కళాశాల ప్రవేశానికి అనుమతి లేదన్నారు. ప్రవేశ పరీక్షల అర్హత పొందిన విద్యార్థులకు పాఠశాల, కళాశాలలో క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అందించడం జరుగుతుందన్నారు. సంపూర్ణమైన పౌష్టికాహారం అందజేస్తూ ఉజ్వల భవిష్యత్తును విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతిభ కలిగిన గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జనసేన లో బూర్లే అనుచరులు భారీ ఎత్తున చేరిక.



**కొత్తూరుఫిబ్రవరి27(మేజర్ న్యూస్ ):** కొత్తూరు మండలం మెట్టూరు బిట్ వన్ కు చెందిన వైసీపీ నేత బూర్లే శ్రీనివాసరావు తన అనుచరులు తో శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు ఇంచార్జి సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరారు.మెట్టూరు బిట్ వన్ గ్రామం బూర్లే శ్రీనివాస్ ఇంటికి శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు ఇంచార్జి సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ , ఆయన సతీమణి భావానీ శుక్రవారం బూర్లే శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి సాదారంగా పార్టీ లోనికి ఆహ్వానించారు. బూర్లే ఆధ్వర్యంలో ఆయన అనుచరులు సుమారు నాలుగు వందల మంది పార్టీలో చేరారు కోరికాన దంపతులకు బూర్లే సాధారంగా ఆహ్వానం పలికారు. బూర్లే శ్రీనివాసరావు తో సహా ఆయన ముఖ్య అనుచరులు జనసేన సభ్యత్వం తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ రానున్న భవిష్యత్తు జనసేన దే నని అన్నారు. శ్రీనివాసరావు చేరిక తో పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు.

# కొత్తూరు మండలంలో జనసేన సభ్యత్వం ప్రారంభించిన



**కొత్తూరు ఫిబ్రవరి, 27(మేజర్ న్యూస్)** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం లో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం సుడా చైర్మన్ మరియు శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంచార్జి కోరికాన రవి కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన స్థానిక కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో యువత కు ప్రాధాన్యత కల్పించి వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగించాలని పార్టీ అధినేత డెప్యూటీ సియం పవన్ కళ్యాణ్ కృత నిశ్చ్యయం తో ఉన్నారని అన్నారు. అందువల్ల సభ్యత్వ నమోదు కార్యక్రమం లో యువకులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కోరికాన వెల్లడించారు. ఎవరైనా పార్టీ లో చేరితే వారిని సాధారంగా ఆహ్వానిస్తామని అన్నారు. రాబోయేది మనదే నని అన్నారు పాతపట్నం నియోజకవర్గం లో ముప్పై వేలు సభ్యత్వ నమోదు చేయాలన్నది లక్ష్యం కాగా కొత్తూరు మండలంలో పదిహేను వేలు నమోదు చేయాలన్నది లక్ష్యం పెట్టుకొన్నట్లు వెల్లడించారు. మార్చి నెల చివరి నాటికీ పూర్తి చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాతపట్నం జనసేన ఇంచార్జి కోరికాన భవాని , జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మండల పార్టీ అధ్యక్షులు దొంపాక జయరాజ్ , సారిపల్లి ప్రసాదరావు, యల్ తిరుపతి రావు రిగేటి కన్నయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అదరగొట్టిన శ్రీ జ్ఞాన జ్యోతి సైన్స్ ఎక్స్పో




**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్** : నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు సైన్స్ ఎక్స్పో ను శుక్రవారం నిర్వహించారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు సుమారు 200 ప్రాజెక్ట్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ సైన్స్ ఎక్స్పోన్ తిలకించేందుకు నరసన్నపేట పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శ్రీ జ్ఞాన జ్యోతి విద్యార్థుల తయారుచేసిన ప్రాజెక్టులను చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసిన ఉపాధ్యాయుని



ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. బావి భారత సైంటిస్ట్ ల వలె వినూత్న ప్రాజెక్ట్ లతో సైన్స్ ఎక్స్పోను విద్యార్థులు నిర్వహించారు. ప్రతి ప్రాజెక్టు యొక్క పనిచేసే విధానాన్ని విద్యార్థులు తెలియ చెప్పారు. కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ వెలమల భాస్కర రావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మీ సైన్సు ఉపాధ్యాయ బృందం,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 27. మేజర్ న్యూస్:**సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెలియాపుట్టి ఎస్ఐ మహమ్మద్ అమీర్ ఆలీ అన్నారు. మెలియాపుట్టి మండలంలోని పట్టుపురం గ్రామములో సంకల్పం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు తమ ఏటీఎం పిన్, నెట్ బ్యాంకింగ్ పాస్ వర్డు, ఆధార్, బ్యాంక్ వివరాలను గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పరాదు అన్నారు. అలాగే మెలియాపుట్టి రాధా గోవిందస్వామి ఆలయాన్ని సందర్శించి డోలోత్సవాలు గురించి అర్చకులు గోపాలకృష్ణతో చర్చించారు.

# ఖరీఫులో సాగునీరు అందించాలి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** వచ్చే ఖరీఫులో వంశధార కాలువలు మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు అందించాలని గోవిందపురం డీసీ కర్రి అప్పారావు తెలిపారు. శుక్రవారం మండలంలో గల 36ఆర్., 38ఆర్ వంశధార కాలువులను వంశధార డీఈ శిమ్మ శ్రీనివాసరావు, ఏఈ డి. లోకేష్తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మరమ్మత్తులకు గురైన షష్టాలను పరిశీలించి, అంచనాలు వేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అధికారులు తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి 5000 విరాళం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్** : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య ప్రధాతుడు అయినా శ్రీ సూర్యనారాయణమూర్తి ఆలయం నిర్మాణానికి మరువాడ సర్పంచ్ ధనలక్ష్మి దాసరాజు శుక్రవారం రూ 5000 విరాళంగా అందించారు.మరువాడ గ్రామం సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు దంపతుల, పిల్లలు సంధ్య, మోక్ష శ్రీ చేతుల మీదుగా రూ 5000 రూపాయలు విరాళాన్ని ఆలయ నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ధనలక్ష్మి దాసరాజు లు ను సన్మానించి అభినందించారు.

# పంచాయితీల అభివృద్ధికి ప్రాధాన్యత




**మెలియాపుట్టి. ఫిబ్రవరి 27:**గ్రామపంచాయతీలలో ఉన్న వనరులను ఉపయోగించి అవసరమైన పనులు గుర్తించి గ్రామ సభల ద్వారా ఆమోదం తెలిపి అభివృద్ధి పనులు చేయాలని టెక్కలి డీఎల్పిఓ ఐ.వి .రమణ అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు ,డిజిటల్ అసిస్టెంట్లకు గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని, గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టి గ్రామాల పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సక్రమముగా రికార్డులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అమలులో డిజిటల్ సేవలను సమర్ధముగా వినియోగించాలని సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో వి .అప్పయ్య, శివాజీ, ఢిల్లీ రావు , తదితరులు పాల్గొన్నారు.

# పలాస జిల్లాను చేస్తామంటూ- చివరకు తప్పించడం అన్యాయం

**- పాత 12 జిల్లాలను 27 జిల్లాలుగా చేసేటప్పుడు.. పలాసను ఎందుకు విస్మరించారు.**

**- పలాస జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తేనే స్వాతంత్ర్య ఫలాలు సిద్ధిస్తాయి.**

**- ఇదేనా సమాన అభివృద్ధి?**

**- పాలకుల వివక్షత వల్లే ఉద్దానంకు వెనుక బాటు.**

**- వలసల నివారణకు సాగునీటి వనరుల కోసం వంశధార జలాలు అందివ్వాలి.**

**- పలాస జిల్లా కేంద్రాన్ని విస్తరించడం పట్ల రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడం తథ్యం.**

**- అభివృద్ధి ఫలాలు వెనుకబడిన ప్రాంతానికి అందాలంటే..పలాస జిల్లా కేంద్రంగా ఏర్పాటు అనివార్యం.**

**- ప్రజల ఆకాంక్షలు తీరేవరకు పోరాటం కొనసాగిస్తాం.**

**- పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా).**

**పలాస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పేరుతో పాత 12 జిల్లాలను 27 జిల్లాలుగా పునర్వ్యవస్థీకరణలో భాగంగా కూటమి ప్రభుత్వం పలాస జిల్లాను ఏర్పాటు చేస్తామని చెప్పి,చివరి క్షణంలో తప్పించడం.. ఘోరమైన అన్యాయమని ప్రముఖ సామాజికవేత్త,న్యాయవాది,పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా)ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పలాసలో ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ,రాజ్యాంగం ప్రసాదించిన అభివృద్ధి ఫలాలు సమానంగా అందించవలసి ఉండగా,శ్రీకాకుళం జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురైనాయని,అందువల్ల ఉద్దానంతోపాటు పాతపట్నం,టెక్కలి నియోజకవర్గాలు అభివృద్ధిలో వెనుకబడ్డాయని,అందువల్ల ఈ ప్రాంతం వలసల అడ్డాగా ముద్రపడ్డాయని దువ్వాడ శ్రీధర్ (బాబా) ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ వల్ల ఆయా ప్రాంత ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు లభించడం వల్ల అధిక ప్రయోజనాలకు కలుగుతాయని,ఒక్క శ్రీకాకుళం జిల్లా విషయంలో మాత్రం కొన్ని నియోజకవర్గాలు పూర్తిస్థాయిలో సమానమైన నిధులు వాటా పొందలేకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన వివరించారు.పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టుగా జనాభా దామాషా పద్ధతిలో నిధులు కేటాయింపులు ఉండాలని,అయితే శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఇచ్ఛాపురం నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమని,అక్కడ ప్రజానీకం వైద్య,ఆరోగ్య అవసరాల కోసం గానీ ఇతర కీలక పనులు నిమిత్తం శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి రావాలంటే దాదాపు 130 కిలోమీటర్ల వరకు ఇబ్బందికరమైన ప్రయాణం చేయవలసిన పరిస్థితి కొనసాగు తుందన్నారు.వాస్తవానికి ఈ ప్రాంతంలో ఎటువంటి భారీ పరిశ్రమలు లేవని, వంశధార నదీ జలాలు ఇచ్ఛాపురం వరకు తరలిస్తే,ఇక్కడ వ్యవసాయం సస్యశ్యామల మవుతుందన్నారు.మూలపేట ఓడరేవు అందుబాటులోకి వస్తే పలాస కేంద్ర బిందువుగా మారడం వల్ల, అనేక పరిశ్రమలు వస్తాయని, అదేవిధంగా స్థానికులకు ఉద్యోగ,ఉపాధి



అవకాశాలు మెరుగు పడతాయని,వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్నో దశాబ్దాలు నుండి ఈ ప్రాంతం నిర్లక్ష్యం చేయబడిందని,అయినప్పటికీ పలాస కేంద్రంలో జీడి పరిశ్రమ స్వతహాగా నిడదొక్కోవడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో పలాస జీడిపప్పుకు మంచి గుర్తింపు ఉందని,ఈ పరిశ్రమ ద్వారా సుమారు 30000 మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు.ఎన్నో దశాబ్దాల నుంచి ఈ ప్రాంత అభివృద్ధిపై కొందరు పాలకులు నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రంలో మిగతా ప్రాంతాల అభివృద్ధి కంటే వెనకబడిపోవడానికి కొందరు పాలకులు చేసిన అన్యాయమే నన్నారు. జాతీయ రహదారి,రైల్వే లైను,సముద్ర తీరం, పరిశ్రమలు నెలకొల్పోయినందుకు మరికొన్ని బీడు భూములు,ప్రభుత్వ బంజరు భూములు ఉన్నాయన్నారు. ఇప్పుడిప్పుడే పలాస పట్టణీకరణ దిశగా ప్రయాణం చేస్తుందన్నారు.ఈ నేపథ్యంలో పాతపట్నం,టెక్కలి, ఇచ్ఛాపురం నియోజకవర్గాలతో పాటు పలాస నియోజకవర్గం కలిపి జిల్లాను ఏర్పాటు చేస్తే, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు వాటా ఈ ప్రజానీకం అవసరాలకు ఉపయోగపడటం వల్ల,ఇక్కడ ప్రజానీకం జీవన ప్రమాణాలు ఎంతో మెరుగుపడతాయని,ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించి,యుద్ధ ప్రాతిపదికన పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని దువ్వాడ శ్రీధర్ (బాబా) డిమాండ్ చేశారు.ఏ ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో శాశ్వతం కాదని,చేసిన అభివృద్ధి పనులే మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు తీర్పునిస్తుంటారని,అలా కాదని పలాస ప్రాంత ప్రజలకు అన్యాయం చేసిన పాలకులకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పక మునుపే.. మేల్కొని ఉద్దానం ప్రాంత ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా గుర్తించి తక్షణం పలాస జిల్లాను ప్రకటించాలని,లేకపోతే ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని దువ్వాడ శ్రీధర్ (బాబా) హెచ్చరించారు.

## కురిసిన వర్షం నువ్వు పంటకు లాభదాయకం..



**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్** : నరసన్నపేట పరిసర ప్రాంతాలలో ఇటీవల కురిసిన వర్షం నువ్వుల పంటకు చాలా అనుకూలం మని మండల వ్యవసాయ అధికారి సూర్య కుమారి తెలియజేశారు. రైతులు నువ్వు పంటలో కొన్ని యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నువ్వుల దిగుబడిని పెంచుకోవచ్చని అని ఆమె అన్నారు. పంట వయసు 20-30 రోజుల మధ్యలో 19:19:19 అనే ఎరువును ఒక ఎకరానికి ఒక కిలో చొప్పున పిచికారీ చేయాలి. దీనితో పాటు రసం పీల్చే పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 60 మిల్లీలు లేదా ఏసిఫేటు 300 గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేయాలి.పంట 50-55 రోజుల వయసున్నప్పుడు తేలికపాటి నీటి తడులు అందించాలి. తరువాత 13:0:45 అనే ఎరువును ఎకరాకు 1కేజీ 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.కాండం కుళ్ళు గాని వేరు కుళ్ళు గాని గమనిస్తే కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా మెంకోజెబ్ 3 గ్రాములు లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలని వ్యవసాయ అధికారి సూర్యకుమారి తెలియజేశారు.

## గిరిజనుల రేషన్ కష్టాలకు చెక్



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 27. మేజర్ న్యూస్:**మెలియాపుట్టి మండలం ముకుందాపురం గిరిజనులు రేషన్ కొరకు 10 కిలోమీటర్లు నడిచి సుందరాడ గ్రామము నుంచి రేషన్ సరుకులు తీసుకుంటున్నారు.శుక్రవారం ముకుందాపురం గ్రామములో రంగం వీధిలో ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆదేశాల మేరకు అధికారులు రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభించారు. గిరిజనుల రేషన్ ఇక్కట్లను ప్రజా దర్బార్ లో గిరిజన నాయకురాలు బైరసింగ్ ధరణి ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో రేషన్ ప్రారంభించినందుకు గిరిజనులు థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ ప్లే కార్డును ప్రదర్శించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరి సింగి లక్ష్మీనారాయణ, జడ్పిటిసి గూడ ఎండయ్య, సర్పంచ్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నార

# ఎమ్మెల్యే డైలీ - పలాస



**పలాస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష శనివారం నాటి కార్యక్రమాల వివరాలు.ఉదయం 9.30 గంటలకు వజ్రపుకొత్తూరు మండలం పాతటెక్కలి గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.11.00 గంటలకు పలాసలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ మరియు ఆర్అండ్ బి శాఖతో ప్రస్తుతం జరుగుతున్న నియోజకవర్గ పనులు మీద సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.సాయంత్రం 5.00 గంటలకు ఎమ్మెల్యే కార్యాలయంలో మున్సిపల్ శాఖ అధికారులు తో,రానున్న వేసవి కాలంలో మున్సిపాలిటీ లో త్రాగునీరు మరియు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.

# రైతు సంక్షేమ బడ్జెట్..



**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ను రైతు సంక్షేమ బడ్జెట్ గా అభివర్ణించారు. రైతు అభివృద్ధి, వ్యవసాయ పురోగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది వ్యవసాయ రంగానికి గణనీయంగా అధిక నిధులు కేటాయించడం ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గత ఏడాది కేటాయింపులతో పోలిస్తే ఈసారి రూ.53,750 కోట్లకు పైగా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రూ.541 కోట్లు అదనంగా పొందుపరచడం విశేషమన్నారు.గత ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు, పంట రవాణా, నాణ్యమైన మద్దతు వంటి అంశాల్లో సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని పేర్కొన్నారు. రైతు భరోసా కింద ప్రకటించిన పూర్తి సాయం అందలేదని, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, "అన్నదాత సుఖీభవ" పథకం ద్వారా రైతులకు రూ.20,000 ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రెండు విడతల్లో నిధులు జమ చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.6,000కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందన్నారు.అలాగే గతంలో పెండింగ్లో ఉన్న పంటల కొనుగోలు బకాయిలను కూడా ప్రస్తుత ప్రభుత్వం చెల్లించిందని, రూ.16,674 కోట్ల మేర రైతులకు చెల్లింపులు,రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# పలాస ఎమ్మెల్యే కృషితో కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయింపు

**- పలాస ప్రజల చిరకాల స్వప్నం సాకారం.**

**పలాస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**పలాస నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా నిచ్చే కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు శుక్రవారం అధికారికంగా అంకురార్పణ జరిగింది. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం, పురుషోత్తపురం గ్రామంలో కేంద్రీయ విద్యాలయ స్థాపన కోసం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు 139 ను విడుదల చేయడం చారిత్రాత్మక విజయం గా చెప్పుకోవచ్చు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో గల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు భరోసానిచ్చే కేంద్రీయ విద్యాలయాన్ని పలాస కు మంజూరు చేసిన ప్రధాని మోడీ కు, కేంద్ర ప్రభుత్వానికి పలాస నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ముఖ్యంగా ఈ విద్యాలయం సాధించడంలో మొదటి నుంచి అండగా నిలిచి,అలుపెరగని కృషిచేసిన జిల్లా ముద్దుబిడ్డ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని,వారి సహకారం లేకపోతే ఈ కళ ఇంత త్వరగా నెరవేరేది కాదని అన్నారు.జిల్లాపై వారి ఇరువురు కు ఉన్న ప్రేమ,అభివృద్ధి పట్ల చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు వార్త తెలియగానే నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్న ఆనందం తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని ఎమ్మెల్యే శిరీష తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తుకు, నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందన్న భరోసా వారి తల్లితండ్రుల కళ్ళల్లో కనిపిస్తోందని,ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నందుకు గర్వంగా ఉందని ఎమ్మెల్యే శిరీష ఆనందం వ్యక్తం చేశారు.ఈ ఘనత తన ఒక్కదానిదే కాదని,ఇది నియోజకవర్గ ప్రజల విజయం అని,ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని,వారి ఆశీస్సులతో ప్రతిఫలంగా భావిస్తున్నానని అన్నారు.పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శిరీష భరోసా ఇచ్చారు.ఈ శుభ పరిణామానికి సహకరించిన జిల్లా కలెక్టర్,రెవెన్యూ శాఖ అధికారులకు మరియు కూటమి ప్రభుత్వంలోని ప్రతి ఒక్క నాయకుడికి పేరుపేరునా ఎమ్మెల్యే శిరీష ధన్యవాదాలు తెలిపారు.



# ఉపాధ్యాయ సమస్యలపై" ఏ. పి. టి. ఎఫ్" ఆధ్వర్యంలో ధర్నా



**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ 257 ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నరసన్నపేట మండల కేంద్రంలో ఉపాధ్యాయులు తమ సమస్యలపై శుక్రవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి కమిటీ నియమించాలని,ఐ. ఆర్ వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పిఆర్సిడిఏ ఏరియాస్ బకాయిలను, పెండింగ్ డిఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగించవద్దని, యాప్ ల భారాన్ని తగ్గించాలని నినదించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలన్నారు. అనంతరము మండల తాహాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్257 నరసన్నపేట తాలూకా ప్రతినిధులు చింతాడ ధర్మారావు, వేణు గోపాలరావు,నరసింహమూర్తి, ,నరసింహులు, గుంటుకు శ్రీధరరావు,ఆర్ వి రమణ , వెంకటేశ్వరరావు,నరసింహమూర్తి, షణ్ముఖరావు, రామా రామావతారం, మల్లేశ్వరరావు, సింహాచలం పాల్గొన్నారు

# సీపీఎస్ విధానం రద్దు చేయాలి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** సీపీఎస్ విధానం రద్దు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి అన్నారు. రాష్ట్ర ఏపీటీఎఫ్ పిలుపు మేరకు జలుమూరు, కోటబొమ్మాళి మండలాలకు చెందిన ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, అనంతరం స్థానిక తహసీల్దార్ అప్పలరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పించన్ విధానం తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలని, అసెస్మెంట్ బుక్లెట్ విధానం తొలగించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి డి. గోవిందరావు, జలుమూరు, కోటబొమ్మాళి ఏపీటీఎఫ్ నాయకులు నీలమెహన్‌రావు, ఎస్. మురళీధర్, రామారావు, శ్రీను,చల్ల కేశవరావు, నల్లబాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర సభ్యులకు ప్రభుత్వ సహకారం



**అచ్యుతాపురం రూరల్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:** సంఘమిత్ర సభ్యులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సహకారం లభిస్తుందని అభ్యుదయ రైతు, సం ఘమిత్ర పౌడర్స్ అండ్ ప్రొడ్యూసర్స్ కో- ఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ ఆళ్ల అ ప్పలనాయుడు అన్నారు. మండలంలోని చీమలాపల్లిలో పాడిరైతులతో గురువా రం ఆయన సమావేశమయ్యారు. పాడి రైతులంతా సంఘమిత్ర సభ్యులుగా చే రాలని కోరారు. ఒక్కొక్క షేరు విలువ 500 వందలు కాగా, నాలుగు షేర్లుకు గా ను 2వేల రూపాయలు చెల్లించి సభ్యులుగా చేరితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుం చి మరో రూ.రెండు వేలు సహకారం అందిస్తుందన్నారు. నేషనల్ డెయిరీ దవల ప్మెంట్ బోర్డు, ఏపీ స్టేట్ డెయిరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ తరపున మొత్తం 4 వేల విలువైన బాండు సర్టిఫికెట్ను సంఘమిత్ర సభ్యులకు అందజేస్తుందన్నారు. దీంతోపాటుగా రాయితీపై పశుదాణా, తక్కువ ధరకు నాణ్యమైన సాంకేతిక, ఆ ధునిక మెషినరీలు అందజేస్తారని అన్నారు. పది సెంట్లు భూమికి సరిపడా ఆధు నిక బహువార్షిక గడ్డి విత్తనాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. రుణా లు పొందుకోడానికి ప్రాజెక్టు రిపోర్టులు, అధిక దిగుబడి కోసం రైతులకు ఉచిత శిక్షణలు ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి శివ అప్పారావు, గ్రామ పెద్దలు పాడి రైతులు పాల్గొన్నారు.

# అంగనవాడి టీచర్లు హెల్పర్లు సంస్థలు పరిష్కారం చేయాలంటూ చలో విజయవాడ జయప్రదం చేయండి



**అచ్చుతాపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**అంగనవాడి టీచర్లకు,కనీస వేతనం 26000, ఆయాలకు, 20000 పెంచాలని, పెండింగ్‌ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్ గా మార్చాలని, చట్టబద్ధమైన గ్రాట్యుటీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ చలో విజయవాడ జయప్రదం చేయండి ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కుంద్రపు సోమునాయుడు అంగనవాడి మండల కార్యదర్శి కె నారాయణమ్మ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు విస్మరించి అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోగా యాప్ల భారంతో పని ఒత్తిడిని పెంచుతున్నాయని 24 గంటలు యాప్స్ తోనే సరిపోతుంటే ఎప్పుడు పిల్లలకి చదువు చెప్పాలని ప్రశ్నించారు ధరల విపరీతంగా పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీల జీతాలు మాత్రం పెంచడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు అచ్చుతాపురం వరలక్ష్మి, పద్మ, జయ, సత్యవతి, నారాయణమ్మ, అంబిక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# మండలంలో తాగునీటి కష్టాలు

## ఇప్పుడే ఎలా ఉంటే ముందు ముందు ఎలా అంటున్న గ్రామస్తులు



**అచ్యుతాపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్** :మండలంలో తాగునీటి కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రజలు తాగునీటికోసం పడరానిపాట్లు పడుతున్నారు. నిన్న తమ్మయ్యపేట నేడు మోసయ్యపేట ప్రజలు తాగునీటి కష్టాలు తీవ్రమయ్యాయని వాపోతున్నారు. మోసయ్య పేటలో గత మూడు రోజుల నుండి బోరు మరమ్మతులకు గురి కావడంతో త్రాగునీటి సమస్య ఏర్పడింది. అది గమనించిన గ్రామ ఉపసర్పంచ్ పుర్రె శ్రీనివాసరావు, పుర్రె రవిచంద్ర యాదవ్ తమ సొంత నిధితో వాటర్ ట్యాంక్ ను రప్పించి మంచినీరు అందించారు. వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే మండలంలో పలు గ్రామాల్లో చాలా చోట్ల చేతి పంపులు(బోర్లు) నిరుపయోగంగా మారాయి. మరమ్మతులు చేపట్టకపోవడంతో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వాటర్ బాటిల్ సరఫరా కేంద్రాన్ని ప్రారంభించిన పప్పల, ప్రగడ...



**అచ్యుతాపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్మం**:డలంలో సెజ్ పునరావాస కాలనీ దిబ్బపాలెంలో వాటర్ బాటిల్ డిస్ట్రిబ్యూటర్ సరఫరా కేంద్రాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావులు శుక్రవారం ప్రారంభించారు. ఈ డిస్ట్రిబ్యూటర్ సరఫరా కేంద్రంలో వాటర్ బాటిల్ తోపాటు పాలు పెరుగు వంటి పలు రకాలఅధ్యక్షులు లాలం రాజు, క్లస్టర్ ఇంచార్జ్ యాంద్ర అప్పలనాయుడు సరుకులు హోల్ సేల్ ధరలకే సరఫరా చేస్తున్నామని లాలం మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ మండల అధ్యక్షులు పీలా తులసీరామ్ , సీనియర్ నాయకులు కూనిశెట్టి రమణ, లాలం రాము, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, గ్రామ శాఖ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్



**అచ్చుతాపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల తిమ్మరాజుపేట ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ నిర్వహించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ప్రధాన అధికారిని డాక్టర్ జె. ప్రశాంతి ఆధ్వర్యంలో జిల్లా గణాంక అధికారి రామచంద్రరావు, డిపిఓ జగదీష్, జనార్ధన్ తో కూడిన బృందం రికార్డులను, రిపోర్టులను, ఆన్లైన్ సేవలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాల్లో వ్యాధులపై ప్రజలు అవగాహన కల్పించాలని, అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి మందులు అందించాలని, గర్భిణీలు బాలింతలకు అందించిన సేవలు పరిశీలించారు హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఫ్రైడే ఫ్రైడే జరుగుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి శివబాపు నాయుడు ,హెల్త్ సూపర్వైజర్ సునీత, ఉమామహేష్ వైద్య సిబ్బంది జోష్న ,ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి, దివ్య సుందరి, శశికళ, నాగలక్ష్మి, గుణలక్ష్మి, దేవకి, జ్యోతి నాగజ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్



**- నేడు జరగబోయే నారా లోకేష్ యాత్రను విజయవంతం చేయాలి**

**అచ్చుతాపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు గారు అర్జీలను స్వీకరించారు. అనంతరం పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ రేపు ఎలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలంలో బ్లూజెట్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్నారని, నారా లోకేష్ పర్యటనను తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసి నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గెంజి శ్రీనివాసరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు,మజ్జి రామకృష్ణ,కరణం రవి కుమార్,గుప్తా తదితరులు పాల్గొన్నారు

## అచ్చుతాపురం
## మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం




**అచ్చుతాపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్.:**అచ్చుతాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చిన్నారావు తెలిపారు.ఈ సమావేశానికి జడ్పిటిసిలు, ఎంపీటీసీలు మరియు సర్పంచులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## సొంత నిధులతో చేలకు
### విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన కర్రి సాయికృష్ణ



**మునగపాక ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, మహిళలు రాత్రివేళ చేలకు వెళ్లే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మూల సంఘాల పరిధిలో సొంత నిధులతో విద్యుత్ దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని శుక్రవారం దగ్గరుండి పరిశీలించారు,కొన్ని నెలల క్రిందట జరిగిన రైతు సంఘం సమావేశంలో 12 మూల సంఘాల చేల్లో లైట్లు ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని ఆయన కార్యరూపంలోకి తీసుకువచ్చారు. ఇప్పటికే ములబందగోడి, పేటకట్టు, ముసిలితల్లి మూల సంఘం, తంపరముల ప్రాంతాల్లో దీపాల ఏర్పాటు పూర్తి అయి, రైతులకు అందుబాటులోకి వచ్చాయి.మునగపాక -- అరబుపాలెం రహదారి సమీపంలోని శ్రీ వీరాంజనేయ మూల సంఘం పరిధిలోని చేల్లో కూడా విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను సాయికృష్ణ స్వయంగా పరిశీలిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. సాయంత్రానికల్లా అన్ని స్థంబాలపై లైట్లు అమర్చి, రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేయనున్నట్లు తెలిపారు.ఈ చర్యతో రాత్రి వేళల్లో చీకటి సమస్య తొలగిపోనుందని రైతులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా మిగిలిన మూల సంఘాల పరిధిలో కూడా త్వరలోనే దీపాల ఏర్పాటు పూర్తి చేస్తామని సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత మునగపాక మండలంలో చీకటి సమస్య పూర్తిగా తొలగిపోతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భీసెట్టి గోవింద్, ఆడారి కన్నారావు, బి శెట్టి సూరప్పారావు,వీరాంజనేయ మూల సంఘం రైతులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్న వీబిజి రామ్జి పథకం పై అపోహలు వద్దు



**రావికమతం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్న విబిజి రామ్జి పథకంపై అపోహలు వద్దని ఎండిఓ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మరింత మెరుగ్గా విబిజీ రామ్ జి పథకాన్ని రూపుదిద్దరన్నారు. గతం కన్నా దీనిలో పని దినాలు 125 రోజులకు పెంచారని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సయుక్తంగా 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు తో ఈ పథకం అమలవుతుందని చెప్పారు ఈ పథకం పై వేతనదారులకు ఉన్న సందేహాలను, అపోహలను నివారించేందుకు గ్రామస్థాయిలో ఆరు వారాలపాటు రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్న మని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏపీవో చీన్నారావు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ కాలనీలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**మునగపాక ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్** :మండల కేంద్రమైన మునగపాక ఎన్టీఆర్ కాలనీలో సీసీ రోడ్డుకు శుక్రవారం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, ఉప సర్పంచ్ బొడ్డెడ అప్పలనాయుడు, ఆడారి వెంకట సత్యనారాయణ, శంకుస్థాపన నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎన్ ఆర్ జి ఎస్ నిధులు క్రింద 8,80,000, ఎన్టీఆర్ కాలనీకి సిసి రోడ్డు నిమిత్తం నిధులు మంజూరు చేశారన్నారు,మునగపాక గ్రామానికి అత్యధికంగా నిధులు మంజూరు చేసి మునగపాక గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నందుకు స్థానిక శాసనసభ్యులకు సుందరపు విజయ్ కుమార్ కు రుణపడి ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో కూటమ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 'జనసేన ఉద్యమి'సభ్యత్వం
### నమోదు చేసుకున్న జనసేన సీనియర్ నాయకుడు తోట నగేష్.



**పాయకరావుపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**జనసేన సీనియర్ నాయకుడు,ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ శుక్రవారం 'జనసేన ఉద్యమి'సభ్యత్వం నమోదు చేసుకున్నారు.జనసేన ఉద్యమి సభ్యులు ఐ.ఎన్ మూర్తి ఆధ్వర్యంలో తోట నగేష్ మొట్ట మొదటి సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచాల గోపి,ఇంజరపు సూరిబాబు,గట్టెం ఏసు తదితరులు పాల్గొన్నారు

## తోటాడ స్మశానం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మునగపాక ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:** మండలం లో తోటాడ స్మశానం లో ప్రహరీ నిర్మాణానికి.. మోటారు కనెక్షన్ ఏర్పాటుకు స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ 10 లక్షల నిధులు మంజూరు చేశారు, శుక్రవారం ఈ పనులను సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశానానికి ప్రహరీ గోడ లేక, ప్రజలు, ఇబ్బంది పడేవారని ఈ సమస్యను గుర్తించి కూటమి నాయకుల సహాయంతో స్థానిక శాసన సభ్యులైన విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి నిధులు మంజూరు చేసి మా గ్రామ పై ఉన్న అభిమానం మరువలేనిదని అన్నారు

## రూ.36లక్షలతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



**మాకవరపాలెం, ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్:**మాకవరపాలెం మండలంలో బూరుగుపాలెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో రూ.36 లక్షల రూపాయలతో ఈ సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కూటమి హయాంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు .

## వీబీ--జీ రాంజీ పథకం పట్ల అవగాహన తీసుకురండి'



**మేజర్ న్యుస్:**'వీబీ--జీ రాంజీ పథకం పట్ల అవగాహన తీసుకురండి'గొలుగొండఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత అధికారులతో పథకం అమలుపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ, ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్న 'వీబీ--జీ రాంజీ' పథకం గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త స్కీం ద్వారా లబ్ధిదారులకు 125 రోజులపాటు ఉపాధి కల్పించే అవకాశం ఉందని తెలిపారు.అలాగే గ్రామ స్థాయిలో మరిన్ని నూతన పనులు చేపట్టే అవకాశం ఉన్నందున సిబ్బంది సమన్వయంతో పనిచేసి పథకాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సత్య సాయి భజన
## మండలి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య



**అచ్చుతాపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**శ్రీ సత్య సాయి భజన మండలి హరిపాలెం -అందలాపల్లి జూన్ 1 వారి ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఫిబ్రవరి 1 ఆదివారం శ్రీ సత్యసాయి మందిరం హరిపాలెం నందు నిర్వహించబడునని, ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు జరిపి, అవసరమైన వారికి డాక్టర్ సలహా మేరకు కాటరాక్ట్ శస్త్ర చికిత్స చేయబడునని, కంటి శిబిరమునకు హాజరగువారు తప్పనిసరిగా వారి ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్ మరియు రెండు జతల బట్టలు, కంచం, గ్లాసు తీసుకురావాలని అనకాపల్లి జిల్లా మెడికల్ ఇంచార్జ్ కర్రీ ఆది నాగేశ్వరరావు తెలిపారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ కళ్యాణం



**దేవరాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :**మండలంలోని తెనుగుపూడి శారదా నది ఒడ్డున వెలసియున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ కళ్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెనుగుపూడి, వెంకటరాజపురం గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణుల కుటుంబీకులు బ్రహ్మంగారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించి, మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో రెండు గ్రామాల భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి ధ్వజారోహణం.



**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** పట్టణంలోని దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ధ్వజారోహణం ఘనంగా నిరావహించారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారిని పెండ్లి కుమారునిగా అలంకరించి గరుడ ఆల్వార్లకు ఆగమ శాస్త్ర ప్రకారంగా పూజలు నిర్వహించిన అనంతరం ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించి గోవింద నామస్మరణతో, ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత వైభవంగా దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, పులకండం గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్య నిర్వహణ అధికారి కె చంద్ర తేజ, అర్చకులు పులకండం ప్రసాద్ బాబు, పులకండం రాజేష్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోళి మురళి, సిహెచ్ నూకరాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కమనీయం శ్రీదేవి
## భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**దేవరాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్** :మారేపల్లిలో పాండవుల కొండపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల నుంచి వచ్చిన గ్రామాల భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామిని పలువురు ప్రముఖులు దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు.

## రాజుల సన్యాసమ్మ
## పేరంటాల తీర్థం నేడు



**దేవరాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :**మండల కేంద్రంలో రాజుల సన్యాసమ్మ తీర్థం శనివారం జరగనుంది. దీనికోసం ఆక్కడి యువకులు ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి పూజలు నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే మద్యహ్నం అన్న సమారాధన ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## విబిజి రామ్ జి నూతన చట్టం పై అవగాహన కల్పించాలి



**దేవరాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :**ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో వచ్చిన నూతన చట్టాలపై గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది అవగాహన కల్పించాలని శుక్రవారం ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజు ప్రకటనలో పేర్కొన్నారు. విబిజి రామ్ చట్టంలోని 125 రోజుల పనికి చట్టబద్ధమైన హామీ, ఆలస్య చెల్లింపుల నిబంధనలు, నిరుద్యోగ భృతి, పంచాయితీ రాజ్ సంస్థల పాత్ర మొదలుగు అంశాలపై ఒక పాంప్లెట్ ముద్రించిప్రజలకు పంపిణీ చేసి, ఈ చట్టంపై ప్రజలకు పూర్తిస్థాయిలో నాలుగు వారాలపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఈ చట్టం పై అవగాహన పెంచాలన్నారు.

## అక్రమ గ్రావెల్ క్వారీపై మైనింగ్ అధికారులు మెరుపు దాడి





**అచ్యుతాపురంఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**మండలంలోని కొండకర్ల అందలపల్లి కొండకర్లపంచాయతీ అందలాపల్లి గ్రామ సర్వే నంబరు 136/2లో అనధికార గ్రావెల్ క్వారీ సుమారుగా 8 నెలల నుండి రాత్రులు పగలు ఏ టువంటి పర్మిషన్ లేకుండా ఆక్రమంగా తరలిస్తున్న గ్రామస్తులు గమనించే మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదు పై గురువారం మైన్స్ అధికారులు తనిఖీ చేశారు. దీనిపై ఉన్నతాధి కారులకు అందిన ఫిర్యాదు మేరకు అచ్యుతాపురం అనకాపల్లి రోడ్డుకు అవసరమైన గ్రావెల్ తరలిం చేందుకు బీవీఎస్ఆర్ సంస్థ ఇక్కడ క్వారీని లీజుకు తీసుకుంది. ఇదే అవకాశం చేసుకుని సదరు సం స్థకు కేటాయించిన 4.2 హెక్టార్లకు మించి ఇష్టాను సారంగా మైనింగ్ చేస్తోంది. అక్రమంగా వివిధ నిర్మాణ సముదాయాలకు అమ్మకాలు చేస్తోంది. దీనికితోడు రాత్రిళ్లు భీకర శబ్దాలతో కొండను పేల ?చడంతో గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. ఈ వ్యవహారంపై కొండకర్ల పంచాయ తీకి చెందిన గ్రామ పెద్ద కోట్ని అప్పల శివ నూకరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైన్స్ అధికా రులు విచారణ చేపట్టి నివేదిక తీసుకున్నారు.